

# గుర్తింపు

డి. నిషిత

# GURTHIMPU

D. Nishitha

SHORT STORIES

# GURTHIMPU

D. Nishtha
M. Year
TGSWRDC, Nizamabad

School of
Emerging Writers

We sincerely thank

Dr. ALAGU VARSHINI

Secretary, TGSWREIS

Book Title : **Gurthimpu**
Author : D. Nishitha
Chief Editor : Dr. K. Sandhya Deepthi
ISBN : 9789348512987
First Edition : 2024

Copyright c **D. Nishitha**
The authors are responsible for the contents of their papers compiled in the publication. The publishers or the printers or the editors are not responsible to any consequences of copyright infringement for the works presented in this volume. In spite of best efforts, there could be some errors in this publication and the reaches are requested to communicate any errors to the editors to avoid any such errors in future.

**Paramount Publishing House**
Plot No. A-531, H.No. 4-32-521, Phase-1, Allwyn Colony, Kukatpally, Hyderbad.
Ph. 7799000082
Sales Offices:
Hyderabad
Plot No. A-531, H.No. 4-32-521, Phase-1, Allwyn Colony, Kukatpally, Hyderbad.
Ph. 7799000082
New Delhi
C/14, SDIDC Work Centre Jhilmil Colony, New Delhi-100095,
paramountpublishers@gmail.com I alluriasr2005@yahoo.com
Published by Krishna Prasad Alluri for Paramount Publishing House and printed by him at Sai Thirumala Printers.

SCHOOL OF
EMERGING WRITERS
TGSWREIS

# Author's Note

Since one year, am writing these short stories through my imagination. And some of my stories reflect the present society. I merged all my experiences into short stories. In my childhood my father told me the stories of kings/ kingdoms and ethics they upholder. I was very excited to listen to those stories every night before I went to bed. I pondered upon the idea of creating the content of the story. Carrying this curiosity within me, I started writing short stories with the encouragement from 'School of Emerging Writers' wing at our college. My humble thanks goes to the institution TSWRDC, Nizamabad, Principal, Dr. K. Lavanya and Dr. K. Sandhya Deepthi who helped to develop our ideas and skills. I am truly thankful to Srilekha, BA II year, TSWRDC, Nizamabad for travelling along with me and presenting artworks to my stories.

The book "Gurthimpu" reflects the ideas of ethics, love, bonding, caring, relationships and moral values carried out in the society. It involves the idea of hard-work that never goes in vain. It also unveils how a girl achieves her dream and how also talks about how one must treat their parents when they are getting old. I want to dedicate this achievement to my parents who sacrificed their whole life to be by my side and support me in all aspects. Each story in this book has a beautiful ending. I promise you that this book will satisfy the readers. I hope that some of my stories will bring transformation in those who leave their parents alone for their personal benefit and also carry rude behavior towards the poor.

**-D. Nishitha**

CHIEF EDITOR:
Dr. K. Sandhya Deepthi

ILLUSTRATIONS BY:
Kurma Srilekha

# *Letter to the Readers*

To exist, is to create. We wish our young souls to become creators of stories —stories that talk that sing, that move; stories that show and wish to be seen. School of Emerging Writers is enthralled by the essential vision, which is to democratise creativity: to let the minds of our up-and-coming generation of story-tellers delve into every possible dimension of thought, to let their imagination unfold the 'very own' narratives and to let their expression be channeled around ways which leave a liberal room to manoeuvre in the process of self-discovery.

The Book-Writing Project is keen to reconnoiter the process of sharing common imagination and how such a united creative spirit eventually shapes assertiveness among students towards thought. Academics establish strict frontiers; sometimes, institutionalise the charisma of growing and learning within the classroom contexts. Nevertheless, no one is better than a mentor who can map through the mental geography of student community. As a diverse range of skills among students are ceasing to evolve due to a lack of diversity in opportunities— primarily in the arts — one needs to choose to be disquiet about limiting someone's potential by not creating opportunities. Because, as teachers and leaders, we need to create spaces; spaces that accommodate all variety of talents. For that reason, an initiative as this becomes instrumental in constructing one's own creative capabilities outside the traditional framework of academics; discovering and trusting their own selves as capable individuals. We therefore, dream of a liberal space where the boundaries of language, of genre and of subject are discerningly alleviated, helping students stand up to their own individual and collective anxieties.

The famous martial artist, cultural icon and often ideally referred to as "artist + philosopher", Bruce Lee states, "You must be shapeless, formless, like water. When you pour water in a cup, it becomes the cup. When you pour water in a bottle, it becomes the bottle. When you pour water in a teapot, it becomes the teapot. Water can drip and it can crash. Be water, my friend." 'To be water', as Bruce Lee unequivocally suggests, be the life-force of this endeavour; be immeasurably accommodative of everything and every infinitesimal idea sparkling far away in the imaginative minds of this young generation. Discover the brightest and the farthest stars.

Dr. K. Sandhya Deepthi
Coordinator,
School of Emerging Writers,
TGSWREIS.

## About th Artists



The artist for the work "Gurthimpu" is Kurma Srilekha. Her parents are Kurma Mohan and Kurma Suvarna. Her siblings are Pravalika and Abhilash. She hails from Thogita village, Haveli Ganpur Mandal, Medak district. She is currently pursuing BA II year at TSWRDC, Nizamabad. Her interests include painting, dancing, playing games and reading books. She is inspired by "Bhagavathgita" are "Mahabharata." Srilekha says, "I felt that a fabulous art is produced only when the artist's profound interest is portrayed. I am initially very nervous about doing artwork for Nishitha's book, "Gurthimpu." She presented the ideas of love, emotions and ethics in this work. I completely engaged myself in producing this artwork and I am very glad that I am able to successfully finish it. I truly thank my senior, Nishitha for making me part of her wonderful imagination."

| S.No. | Title | Page. No. |
|---|---|---|
| 1. | గుర్తింపు | 1-8 |
| 2. | తండ్రి కష్టం - పిల్లల భవిష్యత్తు | 9-16 |
| 3. | మా ఇంటి మహారాణి | 17-20 |
| 4. | జాన్ జిగిరి దోస్త్ | 21-24 |
| 5. | సాధారణ జీవితం | 25-31 |
| 6. | వృద్ధాశ్రమం | 32-37 |
| 7. | తుది శ్వాస | 38-43 |
| 8. | అనాథగా ఎదిగిన ఐ.ఏ.ఎస్. ఆఫీసర్ | 44-50 |
| 9. | సైనికుడు | 51-59 |
| 10. | వెలుగుగా వెలసిన విగ్రహం | 60-66 |
| 11. | అత్యాచారం | 67-71 |


# గుర్తింపు

ప్రతి ఒక్కరి జీవితం ఎన్నో మలుపులతో ముడిపడి ఉంటుంది. మన జీవితం ఎలా ఉండాలో, మన చేతుల్లోనే ఉంటుంది. మనిషి బ్రతకడానికి ఆహారం, నీరు, గాలి ఎంత ముఖ్యమో, అలాగే, తనకంటూ ఒక గుర్తింపు ఉండడం కూడా అంతే ముఖ్యం. అలాంటి గుర్తింపు కోసం వెతుకుతున్న ఓ అమ్మాయి కథ ఇది.

తనపేరు ఆరాధ్య. తను ఒక సాధారణమైన మధ్యతరగతి కుటుంబంలో పుట్టింది. ఆరాధ్య వాళ్ళ నాన్న ఆటో నడుపుతాడు. అమ్మ బీడీలు చేస్తుంది. అమ్మా, నాన్న, అన్న వీళ్ళే తన ప్రపంచం. నిరంతరం వాళ్ళ సంతోషం కోసమే తన ఆరాటం, కానీ ఆరాధ్య ఎక్కువ భయస్తురాలు. ఏదైనా పని చేయాలి అంటే వందసార్లు ఆలోచిస్తుంది.

ఆరాధ్య ప్రస్తుతం సోషల్ వెల్ఫేర్ డిగ్రీ కాలేజీలో డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతుంది. చిన్నప్పటినుండి ఎన్నో కళలు ఎన్నెన్నో కోరికలు ఉండేవి తనకు, కానీ తనకి ఉన్న భయం తనని అన్నింటికి వెనుకడుగు వేసేలా చేసింది. ఆరాధ్య డిగ్రీ మొదటి సంవత్సరంలో చేరినప్పుడు తన మనస్సులో ఒక బలమైన సంకల్పం నాటుకుంది. తన భయాన్ని దూరంచేసుకొని అన్ని సమయాలలో ధైర్యంగా ముందు అడుగు వేస్తూ వెళ్తాను అని. ఆరాధ్య అనుకున్నట్టుగానే తను కొద్దికొద్దిగా భయాన్ని ఒదిలేసి, ధైర్యంగా ముందుకు రావడానికి ప్రయత్నించింది. అదే సమయంలో తన జీవితంలో ఒక సంఘటన జరిగింది. ఆ సంఘటన తన జీవితాన్ని మార్చేసింది.

ఆరాధ్య కాలేజీలో చేరిన మొదట్లో కొద్దిగా ఇబ్బందిగానే ఉన్నా తరువాత హాస్టల్ వాతావరణాన్ని అలవాటు చేసుకుంది. ఇలా రోజు ఏ మార్పు లేకుండా


TELANGANA SOCIAL WELFARE RESIDENTIAL
DEGREE COLLEGE (W) DASNAGAR



3


యధావిధిగా తన పనులు తాను చేసుకుంటూ హాస్టల్ జీవితం గడుపుతుంది. ఒకరోజు ఆరాధ్య తన స్నేహితురాలు కలిసి సరదాగా మాట్లాడుకుంటున్నారు. అప్పుడే వాళ్ళ పి.డి. మేడమ్ గ్రౌండ్‌కి వచ్చి అందరిని దగ్గరకు పిలిచి గేమ్స్ ఆడేవాళ్ళ పేర్లు రాసి ఇవ్వమన్నారు. కానీ ఎవ్వరు ముందుకు రాకపోవడంతో మేడం కోపడ్డారు. కానీ తరువాత మెల్లగా ప్రేమగా ఇలా చెప్పారు. 'అన్నింటిలో అమ్మాయిలు ముందుండాలి. వెనక అడుగు వేయద్దు. గేమ్స్ ఆడితే ఆరోగ్యం బాగుంటుంది. అలాగే గేమ్స్ బాగా ఆడితే, మన దేశం తరఫున కూడా ఆడే అవకాశం వస్తుంది. మీకంటూ ఒక గుర్తింపు ఉంటుంది. గేమ్స్ అనేకాదు, ఏ రంగంలోనైనా ముందు ఉండాలి. మీకంటూ ఒక సొంత గుర్తింపు సంపాదించుకోవాలి. ఈ సమాజంలో ఒక అమ్మాయి తన కాళ్ళ మీద తాను నిలుచోవడం అంటే అది కదులుతున్న సూదిలో దారం ఎక్కించడం లాంటిది. అందుకే దొరికిన అవకాశాలను వదులుకోవద్దు అని అందరిని మోటివేట్ చేశారు.'

ఇంతలో డిన్నర్ బెల్ కాగానే అందరు లోపలికి వెళ్ళిపోయారు. కానీ ఆరాధ్య మనస్సు మేడం చెప్పిన మాటల దగ్గరే ఆగిపోయింది. రాత్రి మొత్తం పడుకోకుండా పదే పదే ఆ మాటలు గుర్తు చేసుకుంటు ఉంది. ప్రొద్దున కాలేజీకి రెడీ అవుతున్న సమయంలో తన స్నేహితురాలు అయిన నిత్యతో తన ఆలోచన చెప్పుకుంది. అప్పుడు ఆరాధ్యతో నిత్య ఇలా చెప్పింది. అవును! నిన్న మన మేడం చెప్పిన మాటలు నిజం. ప్రతి అమ్మాయికి సొంత గుర్తింపు ఉండాలి. అది తను చేసే ఉద్యోగం అయినా కావచ్చు, తన వ్యక్తిగత ట్యాలెంట్ అయినా కావచ్చు, అని చెప్పింది. ఇలా మాట్లాడుకుంటూ కాలేజీకి వెళ్ళిపోయాము. ఆరాధ్య లైబ్రరీకి వెళ్ళి పేపర్ చదువుతుంది. అందులో వసుంధరలో వికలాంగ మహిళ గిన్నిస్ రికార్డ్


సాధించిందని, అనే వార్త చదివింది. ఆ వార్త చదివిన ఆరాధ్య మనసులో సాధించాలి అనే పట్టుదల వచ్చింది.

ఆరాధ్య ఆలోచనలలో మునిగిపోయింది. అప్పుడే నిర్ణయించుకుంది డిగ్రీ ముగించుకుని వెళ్ళేలోపు, తనకు ఆ కాలేజీలో గుర్తింపు తెచ్చుకోవాలని, ఏదో పుట్టడం, బ్రతకడం, చావడం జీవితం కాదు. మనిషికి సొంత గుర్తింపు ఉండాలి. గాలిపటం ఎత్తుకు ఎగరాలి అంటే గట్టి దారంతోపాటు గాలిపటాన్ని ఎగరేయడం తెలిసిన వ్యక్తి కూడా కావాలి, అలాగే అది మంచి గుర్తింపు? చెడ్డ గుర్తింపు? అనేది మనిషి బ్రతుకున్న జీవితం మీదనే ఆధారపడి ఉంటుంది అని అనుకుంది. ఆరోజు నుండి ఆరాధ్య అన్ని రంగాలలో పాల్గొనేది. తనకు దేంట్లో నైపుణ్యం ఉందో తెలుసుకోవడానికి అన్నీ చేసేది.

ఏమి చేసినా తనకంటూ ఒక గుర్తింపు ఉండాలి అని కఠినంగా కష్టపడింది. ప్రతి మనిషికి ఆ దేవుడు ఏదో ఒక ప్రత్యేకమైన టాలెంట్‌ని ఇస్తాడు. కొందరు డ్యాన్సు బాగా చేస్తే డ్యాన్సర్స్ అవుతారు. సాంగ్స్ పాడి సింగర్స్ అవుతారు. బాగా చదువుకొని మంచి ఉద్యోగస్తులు అవుతారు. ఇలా దేవుడు అందరికి ప్రత్యేక లక్షణాన్ని ఇస్తాడు. ఆ లక్షణాన్ని గుర్తించడం మనిషి చేతుల్లోనే ఉంది. ఆరాధ్య తన నమ్మకం, ప్రయత్నం, తన కష్టాన్ని నమ్ముకుంది. ఆరాధ్య రోజు లైబ్రరీకి వెళ్ళి ఏదోఒక పుస్తకం చదువుకునేది. ఒకరోజు లైబ్రరీలో ఉన్న ఒక కథల పుస్తకం తీసుకొని చదివింది. ఆ పుస్తకం తన కాలేజ్‌లో చదువుతున్న తన సీనియర్ రాసింది. అప్పుడు తనకి అనిపించింది, నేను ఎందుకు ఒక కథల పుస్తకం రాయలేను? అని ప్రశ్నించుకుంది. ఆరోజు వెంటనే వెళ్ళి ఒక పుస్తకం పెన్ను తీసుకొని కొన్ని కథలు తన సొంతగా రాసింది. ఆ కథలన్ని ఒక పుస్తకంగా మార్చి వాళ్ళ కాలేజీలో ఉన్న తన మేడంకి చూయించింది. ఆ పుస్తకంలోని కథలు ఆ మేడంకి బాగా నచ్చాయి.



6


గుర్తింపు

వెంటనే ఆ పుస్తకాన్ని కొందరు పెద్దవాళ్ళకు చూయించి ప్రచురణ చేయించింది. ఆ పుస్తకం కాలేజీలో ఉన్న ప్రతి ఒక్కరు చదివారు. పుస్తకం ముందు పేజీలో 'రైటర్ ఆరాధ్య' అని అచ్చువేసి ఉంది. అది చూసిన ఆరాధ్యకి చాలా సంతోషం కలిగింది. వాళ్ళ అమ్మ నాన్నను పిలిపించి సన్మానం చేశారు. ఆ పుస్తకం బయట బుక్ షాప్స్‌లో ప్రజలు కొనుక్కున్నారు. ఆరాధ్య ఆ ఒక్క పుస్తకంతో ఆగలేదు, ఇంకా కొన్ని కథల పుస్తకాలు రాసింది. ఆరాధ్య ఒక రచయితగా గుర్తింపు తెచ్చుకుంది. వాళ్ళ అమ్మ, నాన్న, అన్న బయట అందరికి ఆరాధ్య గురించి గొప్పగా చెప్పుకున్నారు. చిన్న వయస్సులోనే తను రచయితగా గుర్తింపు పొందింది. కొన్ని రోజుల తరువాత కథల పుస్తకాల వల్ల ఆరాధ్యకి ఉద్యోగం వచ్చింది. ఎన్నో రోజుల కష్టం, ప్రయత్నం, నమ్మకం ఆరాధ్యని ఒక ఉన్నత స్థాయిలో నిలబడేలా చేసింది.

## తండ్రి కష్టం – పిల్లల భవిష్యత్తు

ఈ సృష్టిలో ప్రాణం ఉన్న ప్రతి జీవికి ఏదో ఒక కోరిక ఉంటుంది. కోరికలు ఉన్న ప్రతి జీవి మా కోరికలు తీర్చు అని వేడుకునేది ఒక్క భగవంతుడినే చిన్న కష్టం వచ్చినా చిన్న కోరిక ఉన్నా, ఆ దేవుడి వైపు మాత్రమే చూస్తాం. ఆ భగవంతుడి రూపాలలో అద్భుతమైన ఒక రూపం నాన్న. మనకి ఏదైనా కావాలి అని అడిగితే, ఆలోచించకుండా ఇచ్చేది మన నాన్న ఒక్కడే. తనకి కనిపించేది చూపించేది తల్లి అయితే, తను చూడలేనివి కూడా తన పిల్లలకు చూపించాలి అనుకునేవాడు తండ్రి. అలాంటి తండ్రి ప్రేమను కష్టాన్ని ఈ కథ చూపిస్తుంది.

పడగల్ అనే గ్రామంలో దేవిదాస్ అనే వ్యక్తి ఉండేవాడు. ఆయన చిన్నప్పటి నుండి కష్టజీవి. దేవిదాస్‌కు చదువంటే చాలా ఇష్టం, కానీ ఇంట్లో వాళ్ళ అమ్మనాన్న దేవిదాస్ ఇష్టాన్ని అర్థం చేసుకోలేకపోయారు. ఏడవ తరగతి వరకు చదివి తరువాత పరిస్థితులు చాలా కష్టంగా మారిపోవడంతో చదువు ఆపేసి ఏదో ఒక పనిచేస్తూ కుటుంబాన్ని చూసుకున్నాడు దేవిదాస్. తరువాత కొంత కాలానికి ఆటో కొనుక్కొని నడుపుకున్నాడు. దేవిదాస్‌కు వివాహం జరిగింది. కాలం మారుతున్న కొద్ది దాస్‌కి చదువుమీద ఉన్న ఇష్టం పక్కన పెట్టి, కుటుంబాన్ని పోషించడానికి కష్టపడేవాడు. ప్రొద్దున ఆటో తీసుకొని వెళ్తే ఎప్పుడో చీకటి పడ్డాక రాత్రిపూట వచ్చేవాడు. తిండి, ఆరోగ్యం అనే విషయాలు మర్చిపోయి కుటుంబాన్ని పోషించడానికి నిరంతరం కష్టపడుతూనే ఉండేవాడు కొంతకాలానికి కొడుకు పుట్టాడు. ఇంట్లో పండగ వాతావరణం వచ్చింది. దాస్ కొడుకుతో ఆడుకుంటూ అతని బాధలన్ని మర్చిపోయేవాడు. రోజు కొడుకుని ఎత్తుకొని ఆడిస్తూ ఉండేవారు. ఒకరోజు కొడుకుకి ఆరోగ్యం బాలేక హాస్పిటల్‌కి వెళ్తే మందులకి చాలా డబ్బు ఖర్చు అయింది. దేవిదాస్ ఆ విషయం మర్చిపోయి కొడుకు పుట్టాడు అనే ఆనందంలో కుటుంబ ఖర్చులు మర్చిపోయాడు.






11


తెల్లారి నుండి దేవిదాస్ మునుపటిలాగా పొద్దున వెళ్ళి సాయంత్రం వచ్చేవాడు. దేవిదాస్ భార్య కొడుకుని చూసుకుంటూ ఇంట్లో పనులు చేసుకునేది. అత్త, మామ ఏ పనిలోను సాయం చేసేవారు కాదు. కొన్ని రోజుల తరువాత దేవిదాస్‌కు కూతురు పుట్టింది. కుటుంబ ఖర్చులు మరింత పెరిగాయి. పిల్లలకి మందులు, బట్టలు, ఇంట్లో సామాన్లు అన్ని దేవిదాస్ చేసిన పనితోనే సమకూర్చాలి. పిల్లలు, తల్లిదండ్రులు, ఇంటి సామాన్లు ఇలా ఇతర ఖర్చులతో ఇల్లు కష్టంగా గడిచేది. పిల్లలు ఇద్దరు యూనిఫామ్స్ వేసుకొని, షూ వేసుకొని బస్‌లో వెళ్తుంటే వాళ్ళని చూసి ఆ తల్లిదండ్రులు మురిసిపోయేవారు. ఎంత కష్టపడి అయినా, తన పిల్లలు ఇద్దరు బాగా చదువుకుని పెద్ద ఉద్యోగాలు చెయ్యాలి అని దేవిదాస్ కోరిక. తాను పిల్లలకి ఏ కష్టం తెలియకుండా పెంచాడు. అలిసిపోయి ఇంటికి రాగానే కాలు చాపుకొని కూర్చుంటే కూతురు వచ్చి దేవిదాస్‌ను హత్తుకునేది. ఆ ప్రేమకి నొప్పి మరిచిపోయేవాడు. ఎంత కష్టం వచ్చినా పైకి నవ్వుతూనే ఉండేవాడు. పిల్లలు పెరిగిపోతున్నారు. ఖర్చులు పెరుగుతున్నాయి అని దాస్ దేశం వదిలి దుబాయ్‌కి వెళ్ళాడు.

దుబాయ్‌లో షాప్‌లో ఉన్న బొమ్మలని చూసి తిరిగి వెళ్ళేటప్పుడు తన పిల్లలకి కొనుక్కొని వెళ్ళాలి అనుకునేవాడు. అనుకున్నవి అన్ని జరిగితే అది జీవితం ఎలా అవుతుంది. దాస్ వెళ్ళిన ఐదు నెలలు బాగానే పనిచేసుకున్నాడు. ఇల్లు కూడా ఎలాంటి ఇబ్బంది లేకుండా సాగిపోయింది. కానీ ఐదు నెలల తరువాత అంతా తలక్రిందులుగా అయింది. దాస్ పనిచేస్తున్న కంపెనీ క్లోజ్ చేశారు. వాళ్ళ బాస్ చేతులు ఎత్తేశాడు. తిరిగి ఇండియాకి కూడా పంపించడానికి డబ్బులు ఇవ్వలేదు. పాస్‌పోర్టు ఇచ్చి కంపెనీలో పనిచేసిన వాళ్ళ అందరిని రోడ్డుమీదకి గెంటేశాడు.

ఏం చేయాలో అర్థంకాని పరిస్థితిలో ఇంటికి ఫోన్‌చేసి జరిగింది అంత చెప్పేశాడు. చేతిలో చిల్లిగవ్వ కూడా లేదు. దేశంకాని దేశంలో ఎక్కడ ఉండాలో ఏం అర్థం కాలేదు. తనకి తిరిగి రావడానికి డబ్బులు లేవు, ఇంటి దగ్గరే అప్పు తీసుకొని ఆ డబ్బు దుబాయ్‌కి పంపిస్తే అప్పుడు దాస్ ఆ డబ్బుతో అక్కడ తెలిసిన వాళ్ళసాయంతో ఇండియాకి వచ్చేశాడు. తిరిగి ఇంటికి వచ్చిన దాస్ తలెత్తి భార్యాపిల్లల వంక చూడలేకపోయాడు. పిల్లల ఫీజుకు కూడా డబ్బులు లేక ప్రభుత్వ పాఠశాలలో జాయిన్ చేశాడు. తనవల్ల ఇలాంటి పరిస్థితి వచ్చినందుకు కుంగిపోయాడు. చేసేది లేక మళ్ళీ అప్పుచేసి ఆటో కొనుక్కొని నడుపుకున్నాడు. తిండి, నిద్ర అన్నిటికి దూరం అయ్యాడు. పిల్లలకి మంచి భవిష్యత్తు ఇవ్వాలి, అనుకున్న తన కోరిక తలక్రిందులుగా అయిపోయే సరికి తట్టుకోలేకపోయాడు దేవిదాస్. ఇద్దరు పిల్లలు కూడా ప్రభుత్వ పాఠశాలలోనే వాళ్ళ చదువును కొనసాగించారు. వాళ్ళిద్దరు పదవ తరగతి ఒకరి తరువాత ఒకరు పూర్తిచేసుకున్నారు. దాస్ కొడుకు తన తెలివితేటలతో ప్రయివేటు కాలేజీలో ఫ్రీ సీటు సంపాదించుకున్నాడు. తన కూతురు కూడా మంచి కాలేజీలో చదువుకుంది. దాస్ వాళ్ళిద్దరిని చూసి గర్వపడ్డాడు, కానీ దాస్ ముఖంలో ఏదో బాధ, నా పిల్లలకి నేనేం చేయలేకపోతున్నాను అని, ఒక తండ్రిపడే బాధ వర్ణించడం ఆ దేవుడి వల్ల కూడా కాదు. ఎన్నో కష్టాలు, రాత్రి, పగలు అంటూ తేడాలేకుండా భార్యాభర్తలిద్దరు పనిచేసుకుంటూ వాళ్ళ అప్పు మొత్తం తీర్చేసుకున్నారు, దాస్ మనసు కాస్త ప్రశాంతంగా మారింది.



14



నిరంతరం పనిచేయడం వల్ల దాస్ ఆరోగ్యంలో మార్పులు వచ్చాయి. కానీ అవి ఏం పట్టించుకోకుండా దాస్ పిల్లలను గుర్తుచేసుకొని పని చేసుకునేవాడు. పిల్లలిద్దరు వాళ్ళ నాన్న కోరుకున్నట్టు మంచి ఉద్యోగం సంపాదించాలి అనుకొని బాగా చదువుకున్నారు. వాళ్ళ పైచదువులకి సిటీకి వెళ్ళారు. పిల్లలు అడగకపోయినా ప్రతినెల వాళ్ళకి డబ్బులు పంపించేవాడు. సిటీకి వెళ్ళిన అన్నా చెల్లెలు ఇద్దరు చిన్నప్పటి నుండి తల్లిదండ్రుల కష్టాన్ని చూసి పెరిగినందుకు బాగా కష్టపడి చదువుకున్నారు. ఇలా కొన్నిరోజుల తరువాత అన్నా చెల్లెలికి ఇద్దరికి ఒక మంచి ఉద్యోగ అవకాశం వచ్చింది. కానీ ఆ ఉద్యోగం కోసం ముందుగా యూనివర్సిటీలో ఒక కోర్సు పూర్తిచేయాలి. ఆ యూనివర్సిటీలో జాయిన్ అవ్వడానికి చాలా డబ్బులు కావాలి. ఈ విషయం ఇంట్లో తెలిసింది. అంత డబ్బు ఎలా తీసుకురావాలో దేవిదాస్‌కు అర్థం కాలేదు. కానీ ఆ ఉద్యోగం వస్తే వాళ్ళ జీవితం బాగుంటుంది, దాస్‌కి రాత్రంతా నిద్రపట్టలేదు. ఏం చేయాలి అని ఆలోచిస్తూనే ఉన్నాడు. చివరికి దాస్‌కి ఒక ఆలోచన వచ్చింది. కానీ దాస్ కొడుకు  కూతురు ఆ ఆలోచనకి ఒప్పుకోలేరు. దాస్ ఎంత చెప్పినా వాళ్ళు ఆయన మాట వినలేదు. ఆ ఆలోచన ఏమిటంటే వాళ్ళు ఉంటున్న ఇల్లు వాళ్ళ జీవనాధారం అయిన ఆటోని అమ్మేసి వచ్చిన డబ్బుని పిల్లల ఫీ కట్టాలని. దాస్‌కి ఆ ఇల్లు ఆటో అంటే చాలా ఇష్టం. కష్టపడి ఇటుక ఇటుక పోగుచేసి కట్టిన ఇల్లుని ప్రతి ఆపదలో ఆదుకున్న ఆటోని అమ్మేయాలి అంటే కన్న తల్లిదండ్రులని వదులుకున్నంత బాధగా అనిపించింది దాస్‌కి. కానీ పిల్లల భవిష్యత్తు కోసం, పిల్లలు వద్దు అని చెప్పినా, ఇల్లు, ఆటో అమ్మేసి ఫీ కట్టాడు. అన్నా చెల్లెలు ఇద్దరు కష్టపడి చదివి పెద్ద ఉద్యోగం సంపాదించుకున్నారు. ఆ ఉద్యోగం వాళ్ళ నాన్న ఇచ్చిన వరం. పిల్లల కోసం అన్నీ వదులుకున్న తల్లిదండ్రులకి ఆ అన్నాచెల్లెలు కలిసి పెద్ద ఇల్లు వాళ్ళ నాన్న కోసం కారు కొని ఇచ్చారు. ఆ రోజు వాళ్ళ నాన్న కళ్ళల్లో కనిపించిన ఆనందం ఎంతో విలువైనది. ఆ రోజు నుండి భార్యా పిల్లలతో సంతోషమైన జీవితాన్ని జీవించాడు.

## మా ఇంటి మహారాణి

భగవంతుడు అన్ని చోట్ల ఉండలేడు. కాబట్టి అమ్మని సృష్టించాడు. అమ్మలేకపోతే ఈ సృష్టి ఆగిపోతుంది, అంత గొప్పదైన అమ్మ గొప్పతనం తెలియజేయడమే ఈ కథ. వన్నెల్ (బి) అనే ఒక గ్రామం ఉండేది. ఆ గ్రామంలో శారద అనే మహిళ ఉండేది. తనకి చదువు అంటే చాలా ఇష్టం. ఏదైనా చాలా తొందరగా గ్రహిస్తుంది, అర్థం చేసుకుంటుంది. శారద చిన్నతనంలో చదువుకు ప్రాముఖ్యతను ఇచ్చేది కాదు. వాళ్ళ అమ్మ గంగు. వాళ్ళ నాన్న బాబన్న. రోజు పొలం పనులకు వెళ్ళేవారు. శారదకు ఒక అక్క, అన్న ఉన్నారు. వాళ్ళ అక్క చదువుకోలేదు. ఇంట్లో పనులు చేసుకుంటూ బీడీలు నేర్చుకుంది. కానీ వాళ్ళ అన్న శ్రీనివాస్‌కు శారదలాగా చదువు అంటే ఇష్టం. ఇంట్లో పరిస్థితులు బాగా లేకపోవడంతో శారద చదువుని ఐదవ తరగతిలోనే ఆపేశారు. శారద ఇంట్లో వాళ్ళ అక్కకి సహాయంగా పనులు చేస్తూ ఇంటిని చూసుకునేది. కొన్ని సంవత్సరాలు అయిన తరువాత శారదకి పెళ్ళి కూడా చేశారు. అత్తగారి ఇంట్లో మొదట్లో కొన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నా తరువాత ఆ వాతావరణాన్ని అలవాటు చేసుకుంది. కొన్నిరోజులకి శారద దంపతులకి కొడుకు, కూతురు జన్మించారు. వాళ్ళిద్దరు ఎంత అందంగా, ముద్దుగా ఉన్నారు, ఇలా అత్తా, మామ, భర్త పిల్లలతో తన జీవితాన్ని సాగిస్తున్నా గానీ, ఏదో దిగులు తన మనస్సులో ఎప్పుడు ఉండేది. పిల్లల మంచి చెడు చూసుకుంటూ తన దిగులు మర్చిపోవడానికి ప్రయత్నించేది. కాలం గడుస్తున్న కొద్ది అన్ని మారిపోయాయి. శారద పిల్లలు ఇద్దరు పెరిగి పెద్దయ్యారు. శారద తన భర్త దేవిదాస్‌తో కలిసి పిల్లలిద్దరికి ఆణిముత్యం లాంటి పేర్లు పెట్టినారు. పిల్లల చదువు విషయం మొత్తం శారదనే చూసుకునేది. శారద పెద్ద చదువులు చదవక పోయినా తనకి ఉన్న జ్ఞానం అపారమైంది. పిల్లలకి అన్ని నేర్పించేది, మర్యాదగా మాట్లాడడం చదువుతో పాటు నైతిక విలువలు కూడా నేర్పించేది. అమ్మలా ప్రేమ చూపించడంతోపాటు గురువులా చదువు కూడా నేర్పించింది. అందుకే మన పెద్దలు అన్నారు, తల్లి మొదటి గురువు అని. శారద తన పిల్లలతో చాలా స్నేహంగా ఉండేది. నితిన్, ఆధ్య ఏ విషయం అయినా భయపడకుండా శారదతో చెప్పుకునేవారు.



18




19

నితిన్, ఆధ్య పై చదువులకు పట్టణంకి వెళ్ళారు. ఆధ్య చదువుతున్న కాలేజీలో ఫ్రెషర్స్ పార్టీ వచ్చింది. విద్యార్థులు అందరూ మంచి డ్రెస్‌లు కొనుక్కోవడానికి షాపింగ్ కోసం బయటకు వెళ్దాం అని అనుకున్నారు. కానీ ఆధ్య మాత్రం వాళ్ళ అమ్మకి కాల్ చేసి ఉన్న విషయం అంత చెప్పి తనకు ఒక మంచి డ్రెస్ పంపించమని చెప్పింది. ఆ ఫ్రెషర్స్ పార్టీ రోజు రానే వచ్చింది. అందరు అందంగా తయారయ్యారు. ఆధ్య వాళ్ళ అమ్మ సొంతంగా కుట్టి పంపించిన డ్రెస్ వేసుకుంది. అందరిలో ఆధ్య తయారైన విధానం భిన్నంగా ఉంది. తను చాలా అందంగా కనిపించింది. ఫ్రెషర్స్ పార్టీలో అందరు ర్యాంప్ వాక్ పోటీలో పాల్గొన్నారు. అందులో ఆధ్యకి మొదటి బహుమతి వచ్చింది. తను చాలా సంతోషించింది. వాళ్ళ అమ్మకి కాల్ చేసి చెప్పింది. శారద కూడా చాలా సంతోషించింది. ఆ రాత్రి ఆధ్య మరియు తన స్నేహితులు కూర్చొని మాట్లాడుకుంటున్నారు. ఆధ్య వాళ్ళ మాటల్లో మధ్యలో ఆధ్య డ్రెస్ గురించి టాపిక్ వచ్చింది. ఆ డ్రెస్ వాళ్ళ అమ్మ కుట్టిందని ఆధ్య వారికి చెప్పింది. అందరు వాళ్ళ అమ్మకు చాలా టాలెంట్‌గా ఉందని మెచ్చుకున్నారు. వాళ్ళ అమ్మకి చాలా టాలెంట్ ఉందని గుర్తించలేనందుకు బాధపడింది. వెంటనే ఇంటికి కాల్ చేసి వాళ్ళ అమ్మకి ఉన్న టాలెంట్‌ని ఇంకా అభివృద్ధి చేసి తనకంటూ ఒక మంచిపేరు సాధించేలా చేయాలని ఆధ్య, నితిన్, దేవిదాస్ మాట్లాడుకున్నారు. తరువాత రోజే వాళ్ళ అమ్మ శారదతో ఈ విషయం చర్చించారు. శారద ఒప్పుకోలేదు, కానీ అందరు ఒప్పించడంతో తప్పక ఒప్పుకుంది. బొటిక్‌కి కావలసిన అన్ని వస్తువులు రెడీ చేసి ఒక చిన్న బొటిక్ ప్రారంభించారు. మొదట్లో ఎక్కువ సక్సెస్ కాకపోయినా తరువాత కొన్ని రోజుల్లోనే ఆ బొటిక్ చాలా పెద్ద సక్సెస్ సాధించింది. శారదకి ఉన్న తెలివి, పనిమీద శ్రద్ధ, బొటిక్ సక్సెస్‌కి కారణమయింది శారద తెలివిని గుర్తించిన మనుషులు.ఎవరి ఇంట్లో ఏ పెళ్ళి జరిగినా, ఏ ఫంక్షన్ జరిగినా అందరికి ముందుగా గుర్తుకువచ్చే పేరు 'శారద'. ఎందుకంటే తను రెడీ చేసిన డిజైన్స్ అంత అందంగా ఉండేవి. ఆ తరువాత శారద చాలా సంతోషంగా ఉండేది. తన దిగులు మొత్తం తన పిల్లలు పోగొట్టారు. వాళ్ళ అమ్మని బెస్ట్ పొజిషన్‌లో చూస్తున్నందుకు ఇంట్లో అందరు ఆనందాల పండుగ చేసుకున్నారు.

## జాన్ జిగిరి దోస్త్

ముగ్గురిలో ఏ ఒక్కరిని ఎవరైనా ఏమైనా అంటే మిగతా ఇద్దరు తిరగబడేవారు. ఏ పని చేసినా ముగ్గురు కలిసే చేసేవారు. రోడ్డుమీద ఒకరి భుజంమీద ఒకరు చేతులు వేసుకొని వెళ్తున్న వీళ్ళని అక్కడి పెద్దవాళ్ళు చూసి వీళ్ళ స్నేహం ఎప్పటికి ఇలానే ఉండాలి అని కోరుకునేవారు. వివేక్, విశాల్, శివ వాళ్ళ ఇంట్లో వీళ్ళ స్నేహాన్ని చూసి మురిసిపోయేవారు. శివకి స్కూల్‌కి వెళ్ళడం అస్సలు ఇష్టం ఉండేదికాదు. రోజు స్కూల్‌కి వెళ్ళను అని ఏడ్చేవాడు. శివని చూసి వివేక్, విశాల్ కూడా మారాం చేసేవారు. ఈ ముగ్గురు ఇళ్ళలో రోజు ఇదే రామాయణం జరిగేది.

స్కూల్‌కి వెళ్ళినా ఎప్పుడు సాయంత్రం అవుతుంది, ఎప్పుడు ఇంటికి వెళ్ళి ఆడుకోవాలి అని ముగ్గురు ఎదురుచూసేవారు. ఇలా బాల్యం మొత్తం అల్లరి పనులతో గడిపేశారు. స్కూల్ నుండి కాలేజ్‌కి వచ్చారు. ఇంట్లో పరిస్థితులు మారిపోయి ఆర్థిక సమస్యలు ఎక్కువైపోయాయి. ముగ్గురిది మధ్యతరగతి కుటుంబాలు. వయస్సు పెరిగిన కొద్ది ఇంటి సమస్యల మీద ఆలోచనలు ఎక్కువ పెరిగాయి. రోజు కాలేజ్‌కి వెళ్ళి వచ్చిన తరువాత ఏదో పనిచేసుకుంటూ ఇంటికి సహాయంగా ఉండేవారు. శివ కాలేజ్‌ని మధ్యలో ఆపేశాడు. కాలం గడుస్తున్న కొద్ది ఈ ముగ్గురి మధ్య మాటలు తక్కువయ్యాయి. రోజు కలిసి బయటకూర్చొని నవ్వుతూ సంతోషంగా మాట్లాడుకుంటూ ఉండే ఈ ముగ్గురు స్నేహితులు, ఒక్కసారిగా మౌనంగా మారిపోయారు. ఎప్పుడో బయటికి వెళ్ళినప్పుడు రోడ్డుమీద కనిపిస్తే మాట్లాడుకునేవారు.



22




వీరు ముగ్గురు కాల్ చేసి మాట్లాడుకుంటున్నప్పుడు ఈ ముగ్గురి ముఖంలో కనిపించిన ఆనందం అనంతమైనది. ఇన్ని సంవత్సరాలు దూరంగా ఉన్న బాధ ఒక్క క్షణంలో ఆనందాల హరివిల్లుగా మార్చేసింది. చాలాసేపు ఫోన్ మాట్లాడుకున్నారు. వాళ్ళ బాధలు అన్ని మర్చిపోయి, మళ్ళీ బాల్యం వయస్సుకు వచ్చారు. అప్పుడు విశాల్, వివేక్, శివలతో ఇలా అన్నాడు. నాకు మీరిద్దరు చాలా గుర్తుకు వచ్చారు. మీతో మాట్లాడడానికి ఎన్నోసార్లు ప్రయత్నించి ఆగిపోయాను. ఎందుకంటే మనస్సు చెప్పిన ధైర్యం గొంతు వరకు రాలేకపోయింది. మనసు మాట్లాడమని చెప్తే మైండ్ మాత్రం నీ బాధను వాళ్ళకి చెప్పి నీ స్నేహితులను బాధపెడతావా? అని ప్రశ్నించింది. చిన్నప్పటి నుండి నాకు ఏ కష్టం వచ్చిన మీరు ఇద్దరు నాకు తోడుగా నిలబడ్డారు. కానీ ఇప్పుడు నా కష్టాలన్ని చెప్పి మిమ్మల్ని బాధపెట్టాలి అనిపించలేదు. అందుకే నా బాధని నాలోనే దాచుకొని అందరికి దూరంగా ఉంటున్నాను. ఒంటరిగా మిగిలిపోయాను. మీరు ఎక్కడ ఉన్నా సంతోషంగా ఉండాలి అని కోరుకున్నాను అని చెప్పాడు. ఆ మాట వినగానే వివేక్, శివ ఇలా అన్నారు. మన ముగ్గురం ఒకరినొకరు బాధ పెట్టలేక దూరంగా ఉన్నాం. అంతేగాని మరే స్వార్థం లేదు అని అన్నారు.

కొన్నిరోజుల తరువాత వివేక్, విశాల్, శివ వాళ్ళ సొంత ఊరికి వచ్చి ముగ్గురు కలిసి ఒక వ్యాపారం పెట్టారు. మెల్లిమెల్లిగా వాళ్ళ వ్యాపారం మెరుగుపడింది. వాళ్ళ ముగ్గురికి ఆర్థిక సమస్యలు మెరుగుపడ్డాయి. సొంత ఊరిలో అయిన వాళ్ళందరికి దగ్గరగా ఉండి చాలా సంతోషంగా వాళ్ళ జీవితాన్ని గడిపారు. ఎన్ని కష్టాలు, బాధలు వచ్చినా మన అనుకున్న వాళ్ళని దూరం పెట్టకూడదు. కష్ట సుఖాలలో తోడుగా ఉండే స్నేహితులను కుటుంబ సమస్యల వల్ల వదిలేసుకోవద్దు. మనిషికి ఎన్ని బాధలు ఉన్న స్నేహం అనే వరం మనకి ఎప్పుడూ తోడుగా ఉంటుంది. మన జీవితంలో ఎన్ని కష్టాలు వచ్చినా, స్నేహితుడు అనే అదృష్టం మనతోనే ఉంటుంది. కలిసి ఉంటే కలదు సుఖం అనే విషయాన్ని ఈ ముగ్గురు స్నేహితులు తెలుసుకున్నారు.

## సాధారణ జీవితం

ఈ ప్రపంచంలో మూడు తరగతుల వ్యక్తులు ఉంటారు. బీదవారు, మధ్యతరగతి వారు, ధనికులు. బీదవారు ఎవరైనా సహాయం చేస్తారేమో అని ఎదురుచూస్తారు. ధనికులు వారి గురించి మాత్రమే ఆలోచించుకునే స్వార్థపరులు. మధ్య తరగతి వారు మాత్రం ఎవరి మీద ఆధారపడకుండా స్వార్థంగా ఆలోచించకుండా పనిచేసుకుంటూ జీవితాన్ని సాగిస్తారు. అలాంటి ఒక మధ్య తరగతి కుటుంబం కథ ఇది.

మల్కాపూర్ అనే గ్రామంలో గంగాధర్, లలిత అనే భార్యాభర్తలు ఉండేవారు. వాళ్ళకి వినయ్, వికాస్ అనే ఇద్దరు కొడుకులు ఉన్నారు. గంగాధర్ రోజూ కూలిపనికి వెళ్ళేవాడు. లలిత పొలం పనులకు వెళ్ళేది. ఒకరోజు పనికి వెళ్ళకపోతే తరువాత రోజు గడవడం కష్టంగా ఉండేది. రోజంతా పనిచేసి వచ్చిన గంగాధర్, లలితకు పిల్లల ముఖం చూడగానే వాళ్ళ బాధ మొత్తం మరిచిపోయేవారు. మధ్య తరగతి కుటుంబం అంటే డబ్బుకు మాత్రమే లోటు కానీ, ప్రేమకి ఏ లోటు ఉండదు. గంగాధర్, లలిత పిల్లలని ఎంతో ప్రేమగా చూసుకునేవారు. కానీ వినయ్, వికాస్ మాత్రం ఎప్పుడూ వాళ్ళ తల్లిదండ్రులను బాధపెట్టేవారు. చిన్నతనం నుండి వాళ్ళకు మొండితనం బాగా అలవాటయ్యింది. ఇంటి పరిస్థితులను అర్థం చేసుకునేవారు కాదు. ఇంట్లో డబ్బు లేకున్నా అన్ని కొనివ్వమని గొడవ చేసేవారు. ఆ పిల్లల కోరికలు తీర్చడానికి ఆ తల్లిదండ్రులు పడేకష్టం వర్ణణాతీతం. ఎన్ని చేసినా వినయ్, వికాస్ వాళ్ళ తల్లిదండ్రుల దగ్గర డబ్బులు లేవని అసహ్య పడేవారు. ఆ తల్లిదండ్రుల బాధను పట్టించుకునేవారు కాదు. వాళ్ళ స్నేహితులు కొత్తబట్టలు కొనుక్కున్నారని, మాకు కూడా కొత్త బట్టలు కావాలి అని గొడవ చేసేవారు. తినకుండా ఉండేవారు. లలిత, పిల్లలు ఆకలితో పడుకోవడం చూడలేక భర్తతో చెప్పి అప్పు చేసి మరీ వాళ్ళకు కొత్తబట్టలు కొనిచ్చేవారు. ఆ భార్యాభర్తలు మాత్రం చిరిగిన బట్టలు వేసుకునేవారు. పిల్లలు కొత్తబట్టలు వేసుకున్నాక వాళ్ళను చూసి మురిసిపోయేవారు.




ఒకరోజు వినయ్, వికాస్ వాళ్ళ స్కూల్‌లో టూర్‌కి వెల్దామనుకున్నారు. ఒక్కరికి రెండు వేల రూపాయలు తీసుకొని రమ్మన్నారు. ఈ విషయం ఇంట్లో వాళ్ళ అమ్మ నాన్నకు చెప్పారు. వాళ్ళిద్దరు అంత డబ్బు మన దగ్గర ఎక్కడ ఉంది అని వాళ్ళ అమ్మ, నాన్న పిల్లలకి నచ్చచెప్పడానికి చూశారు. కానీ ఇంట్లో ఒక్క రూపాయి కూడా లేదు. ఎవరు అప్పుకూడా ఇవ్వడం లేదు. వినయ్, వికాస్ ఇంట్లో పరిస్థితులను అర్థం చేసుకోలేదు. టూర్‌కి పంపించనందుకు తల్లిదండ్రుల మీద కోపంతో వాళ్ళతో మాట్లాడడం మానేశారు. ప్రతిక్షణం పిల్లల సంతోషం కోసం బ్రతుకుతున్న ఆ తల్లిదండ్రులు వాళ్ళ నిర్ణయానికి చాలా బాధపడ్డారు.

వినయ్, వికాస్ ప్రతిసారి వాళ్ళ అమ్మనాన్నను అసహ్యించుకునేవారు. ఏది అడిగిన ఇవ్వలేరు అని కోప్పడేవారు. ఇలాంటి డబ్బులేని వాళ్ళకి పుట్టించాడు అని కోపగించుకునేవారు. ఆ దేవుడిని తిట్టుకునేవారు. ఇలా కాలం గడిచిపోయింది. వినయ్, వికాస్ పెద్దవారు అయిపోయారు. కానీ ఒక్క పనికూడా చేసేవారు కాదు. గంగాధర్, లలిత ఇద్దరే నిరంతరం పనిచేయడంతో వయస్సు మీద పడుతున్న కొద్ది వాళ్ళ ఆరోగ్యం క్షీణించింది. అయినా ఆ తల్లిదండ్రులు ఇద్దరు వాళ్ళకి తోచిన పనిచేస్తూ ఇల్లుని గడుపుతున్నారు. 'ఎదిగిన కొడుకులు ఇద్దరు ఉన్నారు, కానీ తల్లిదండ్రులకి తోడుగా నిలువలేకపోతున్నారు' అని గంగాధర్, లలిత బాధపడ్డారు. ఒకసారి లలిత తన కొడుకులతో ఇలా చెప్పింది. 'నాన్నకి, నాకు ఆరోగ్యం బాగుండడం లేదు, మీరు ఇలా ఎన్ని రోజులు ఖాళీగా ఉంటారు. ఏదో ఒక పనిచేస్తూ మాకు సహాయంగా ఉండండి' అని చెప్పింది. వెంటనే వికాస్ వాళ్ళ అమ్మతో 'మీలా రోజూ కూలిపనికి వెళ్ళడం మధ్యతరగతి బ్రతుకులు బ్రతకడం మాతోకాదు. పెద్ద ఉద్యోగం, డబ్బు ఉన్న జీవితం జీవించాలి, అంటూ తల్లిదండ్రులను, బ్రతుకుతున్న బ్రతుకును అవమానిస్తూ మాట్లాడాడు' ఆ మాటలకు ఆ కన్నతల్లి మనసు విరిగిపోయింది. ఒకరోజు గంగాధర్ ఆరోగ్యం బాలేనందున లలిత తక్కువ డబ్బులకు వైద్యం చేస్తున్నారని తెలిసి ఒక చోటుకు తీసుకువెళ్ళింది.


వినయ్, వికాస్‌కి ఇంటిని జాగ్రత్తగా చూసుకొమ్మని చెప్పి, మేము ఒక వారంరోజుల తరువాత వస్తామని చెప్పి వెళ్ళిపోయారు. మరుసటిరోజు నుండి ఇంటిపని, వంటపని వినయ్, వికాస్ కలిసి చేసుకున్నారు. ఆరోజు రాత్రి ఒంటి నొప్పులతో పడుకున్నారు. అమ్మ రోజూ బయటపని చేసుకొని, ఇంటిపని చేసి ఎంతగా అలసిపోతుందో అని ఆలోచించారు. కానీ ఏరోజు లలిత పిల్లలకు తన బాధ చెప్పుకోలేదు. ఇలా వారం రోజులు గడిచిపోయాయి.

ఇంకా గంగాధర్, లలిత రాలేదు. ఇంట్లో సరుకులు అయిపోయాయి. వంట చేసుకోవడానికి ఏ సరుకులు లేవు, చేతిలో రూపాయి లేదు. చేసేదిలేక అన్నదమ్ములిద్దరు పనికోసం బయటకు వెళ్ళారు. ఎర్రటి ఎండలో పనికోసం వెతుకుతూ వెళ్ళారు. కళ్ళు చెమ్మగిల్లుతున్నాయి. కాళ్ళు నొస్తున్నాయి. శరీరం అలసిపోయింది. కానీ పని దొరకలేదు. ఎక్కడికి వెళ్ళి పని అడిగినా 'ఏ రోజు కూడా ఒళ్ళు వంచి పనిచేయలేరు, ఇంత వయసు వచ్చినా ఇంకా తల్లిదండ్రుల మీదనే ఆధారపడ్డారు. మీరేం పనిచేస్తారు' అని వెక్కిరించారు. మరుసటిరోజు పొరుగూరికి వెళ్ళి పని వెతుక్కున్నారు. ప్రొద్దున ఆరు గంటలకు వెళ్ళి రాత్రి ఎనిమిది గంటల వరకు పనిచేసి ఐదువందల రూపాయలతో సరుకులు కొనుక్కొని ఇంటికి వచ్చి వంటచేసి తినేసి బయట కూర్చున్నారు. రోజంతా ఎర్రటి ఎండలో ఒక్కరోజు పనిచేస్తే ఐదువందల రూపాయలు వచ్చాయి. ఒళ్ళంతా నొప్పులు వచ్చాయి.

అలాంటిది వయసుమీద పడ్డ తల్లిదండ్రులు ఎన్నో ఆలోచనలతో, ఎన్నోకష్టాలతో ఆరోగ్య సమస్యలతో రోజంతా పనిచేసి ఇంటికి వచ్చిన తల్లిదండ్రులను మన మాటలతో ఎంతో బాధపెట్టాము. డబ్బులకోసం ఎంతగానో ఇబ్బంది పెట్టాము. అని గుర్తుచేసుకొని పశ్చాత్తాప పడ్డారు. ఒక రెండు రోజుల తరువాత గంగాధర్, లలిత ఇంటికి వచ్చారు. వచ్చిన తల్లిదండ్రులని చూసి వినయ్, వికాస్ ముఖం సంతోషం, బాధల మధ్య ఉంది. అంతగా బాధ పెట్టిన అమ్మ, నాన్నని ఎలా క్షమించమని అడగాలో తెలియలేదు. వెళ్ళి గంగాధర్, లలిత కాళ్ళమీద పడి ఏడుస్తూ పశ్చాత్తాప పడ్డారు. మార్పు కనిపించిన కొడుకులను చూసి ఆ తల్లిదండ్రులు ఎంతో సంతోషపడ్డారు. ఆ రోజునుండి వినయ్, వికాస్ బయట ఉద్యోగం వెతుక్కొని, ఇంటిని, తల్లిదండ్రులను బాగా చూసుకున్నారు. జీవిస్తున్న స్థాయిని అవమానించకుండా ఉన్న దాంట్లో సంతోషంగా జీవిస్తున్నారు.



30


వృద్ధాశ్రమం

# వృద్ధాశ్రమం

ప్రేమ పంచడానికి తల్లిని, ధైర్యాన్ని పంచడానికి తండ్రిని ఇచ్చాడు ఆ భగవంతుడు. మనకి నడక నేర్పిన నాన్న నడవలేని పరిస్థితిలో ఉన్నప్పుడు తోడుగా ఉండి చేయి పట్టుకొని నడిపించలేని పిల్లల జీవితం, అడగకున్నా మన ఆకలిని అర్థం చేసుకుని అన్నం పెట్టే అమ్మకి వయస్సు మీద పడిన తరువాత ఒక ముద్ద అన్నం పెట్టని పిల్లల జీవితం వ్యర్థమే. వారు వయస్సులో ఎదుగుతున్నప్పుడు భారంకాని తల్లిదండ్రులు ఆర్థికంగా ఎదిగినప్పుడు భారం అయిపోతున్నారు నేటి ఈ సమాజం. వయస్సు మీద పడ్డ తల్లిదండ్రులను ఎంత కఠినంగా చూస్తున్నారో ఈ కథ తెలియజేస్తుంది.

శ్రీను, మమత అనే దంపతులకు ఒక్కగానొక్క ముద్దుల కొడుకు ఉండేవాడు. అతని పేరు హర్ష. ఒక్కడే కొడుకు కావున చాలా గారబంగా హర్షని పెంచారు. అడగకముందే అన్ని కొనిచ్చేవారు. శ్రీను ఒక ప్రభుత్వ ఉద్యోగి, మమత ఇంటి వద్దనే ఉంటూ ఇంటి పని చేసుకునేది. భర్తకి, కొడుకుకి వండి పెట్టి సంతోషించేది. శ్రీనుకి ఉద్యోగం ఉండడం వల్ల డబ్బుకి ఇబ్బంది లేదు. రోజు ఉద్యోగం నుంచి తిరిగి వచ్చేటప్పుడు హర్షకి రకరకాల బొమ్మలు, చాక్లెట్లు కొని తీసుకువచ్చేవాడు. ఇంటికి రాగానే హర్షని ఎత్తుకొని ముద్దాడేవాడు. హర్షని స్కూల్‌కి పంపించే వయస్సు వచ్చింది. రోజంతా హర్షని చూసుకుంటూ ఉన్న తల్లి మమతకి హర్ష స్కూల్‌కి వెళ్ళిన తరువాత ఇళ్ళు మొత్తం ఏదో వెలితిగా కనిపించేది. హర్షని యూనిఫాంలో చూసి మురిసిపోయేవారు.

హర్షకి ఏ కష్టం, బాధ తెలియకుండా పెంచారు. హర్ష వాళ్ళ అమ్మ వంటింట్లో ఉన్నప్పుడు ఏదైనా చిన్న పని చేసినా తల్లిదండ్రులు ఇద్దరు హర్షని చూసి మురిసిపోయేవారు. నా కొడుకు ఇప్పుడే ఇంత సహాయం చేస్తున్నాడంటే తరువాత రోజుల్లో మమ్మల్ని ఎంత బాగా చూసుకుంటాడో అని ఆనందపడేవారు. హర్ష బాగా చదువుకునేవాడు. కాలేజీలో చేరినప్పుడు శ్రీను, మమత అతనికి కొత్త బైక్, ఫోన్ కొనిచ్చారు.

అడగకముందే డబ్బులు ఇచ్చేవారు. హర్ష తన చదువును పూర్తిచేసుకుని ఒక మంచి కంపెనీలో ఉద్యోగం సంపాదించు కున్నాడు. శ్రీను, మమత వీధిలో వాళ్ళకి, బంధువులకి స్వీట్లు పంచి వేడుకచేసుకున్నారు. హర్ష ఎదుగుదలని చూసి ఆనందంతో ఉప్పొంగిపోయేవారు. అంతా బాగానే జరుగుతుంది అనుకున్న సమయంలో శ్రీను ఉద్యోగం నుండి తిరిగి వస్తున్న సమయంలో యాక్సిడెంట్ జరిగి చనిపోయాడు. భర్త మరణాన్ని మమత తట్టుకోలేకపోయింది. అప్పుడు హర్ష వాళ్ళ అమ్మతో 'నువ్వు ఏం భయపడకు అమ్మ నేను నిన్ను బాగా చూసుకుంటాను అని ఆమెలో ధైర్యాన్ని నింపాడు' ఆ మాటతో మమతకి వెయ్యి ఏనుగుల బలం వచ్చినట్టు అనిపించింది. శ్రీను చనిపోయిన సంవత్సరానికి మమత హర్షకి 'లాస్య' అనే అమ్మాయితో వివాహం జరిపించింది.

హర్ష లాస్య జంట చక్కగా ఉన్నారు. ఏడాది తిరిగేసరికి శ్రీను హర్ష కొడుకురూపంలో మళ్ళీ తిరిగివచ్చాడు. మమత నానమ్మ అయ్యింది. మనవడిని రోజంతా ఆడిస్తుండేది. హర్ష కొడుకు పేరు శ్రీహన్. శ్రీహన్ ఐదు సంవత్సరాల వయస్సు వచ్చేసరికి అంత మారిపోయింది. లాస్య రోజు తన అత్తతో గొడవ పెట్టుకునేది. శ్రీహన్‌ని కూడా మమత దగ్గరికి పంపించేదికాదు. మమత వృద్ధురాలు కావడంతో కళ్ళు కనిపించడం మానేశాయి. శరీరంలో బలం తగ్గిపోయింది. మంచానికి పరిమితం అయ్యింది. మమతని చూసుకోవడం లాస్యవల్ల కాలేదు. రోజు హర్షతో గొడవ పెట్టుకునేది మమతని వృద్ధాశ్రమంలో చేర్పించాలని, కానీ హర్ష బంధువులు చెడుగా అనుకుంటారు అని లాస్యకి నచ్చజెప్పాడు. ఇలా రోజు గొడవలు జరుగుతున్నా. ఒకరోజు హర్షకి వాళ్ళ కంపెనీ తరపున అమెరికాలో జాబ్‌చేసే అవకాశం వచ్చింది. ఆ విషయం ఇంట్లో చెప్పగానే లాస్య చాలా సంతోషించింది. అమెరికాకు వెళ్ళడానికి మమత అడ్డుగా ఉంది అని హర్ష లాస్య కలిసి మమతని వృద్ధాశ్రమంలో చేర్పించారు. కానీ మమత బాధపడలేదు. తన కొడుకు మంచిస్థాయిలో ఉంటున్నాడు అని సంతోషించింది. హర్ష, లాస్య, శ్రీహన్ అమెరికాకు వెళ్ళిపోయారు. కానీ, ఒక్కరోజు కూడా హర్ష వాళ్ళ అమ్మగురించి ఆలోచించలేదు. భార్యా పిల్లలు ఉద్యోగం, డబ్బు ఇవే హర్ష ప్రపంచంగా మారిపోయాయి. మమత రోజు హర్ష ఫోన్ చేస్తాడని ఎదురుచూసేది, తనని చూడడానికి వస్తాడని, కానీ మమత ఆశలు ఆవిరైపోయేవి. కొన్ని నెలల తరువాత వృద్ధాశ్రమం నుండి హర్షకి ఫోన్ వచ్చింది. మమత ఆరోగ్యం పూర్తిగా పాడైపోయింది, హాస్పిటల్‌లో చూయించాలి అని చెప్పారు. కానీ హర్షకి కంపెనీలో మీటింగ్స్ ఉన్నాయి, వీలు కుదిరినప్పుడు వస్తాను అనిచెప్పి ఫోన్ కట్ చేస్తాడు. కానీ వృద్ధాశ్రమం నుండి తరుచుగా ఫోన్ రావడంతో కొన్ని రోజుల తరువాత ఇండియాకి వచ్చాడు. వృద్ధాశ్రమానికి వెళ్ళి చూడగానే మమత ప్రాణం అంత పోయి శ్వాస మాత్రమే ఉంది. తన పరిస్థితి చూస్తే దేవుడు తొందరగా చంపేయడం మంచిది అనిపించేట్టుగా ఉంది. హర్ష వెంటనే హాస్పిటల్‌కి తీసుకెళ్ళాడు.

లోపల చికిత్స చేస్తున్నారు. హర్ష బయట కూర్చున్నాడు. అప్పుడు లోపలి నుండి ఒక వృద్ధ నర్సు బయటికి వచ్చి మమత వాళ్ళ కొడుకు ఎవరు అని అడగగానే హర్ష వెళ్ళి తనముందు నిలుచున్నాడు. ఆ నర్సు హర్షతో ఒక నిజం చెప్పింది అది ఏంటి అంటే 'నువ్వు పుట్టిన తరువాత నిన్ను కన్న తల్లిదండ్రులు నిన్ను వదిలేసి వెళ్ళిపోయారు.'

శ్రీను, మమత నాకు తెలిసిన బంధువులు. వాళ్ళకి పిల్లలు లేరు నీ గురించి చెప్పగానే మేము పెంచుకుంటాం అని చెప్పి నిన్ను తీసుకెళ్ళారు. మళ్ళీ ఇన్ని సంవత్సరాలకి మిమ్మల్ని ఇలా చూశాను. నువ్వు ఈరోజు ఈ స్థాయిలో ఉండడానికి కారణం, నిన్ను పెంచిన తల్లిదండ్రులే అని చెప్పింది. ఆ మాట వినగానే హర్ష మూగబోయాడు. గొంతులో నుండి మాట రాలేదు. ఇంతలో డాక్టర్లు బయటికి వచ్చి మీ అమ్మ చనిపోయింది అని చెప్పారు. హర్ష గుండె ముక్కలయింది. కన్నీరు వరదల మారింది. 'కన్న తల్లిదండ్రులు నన్ను వదిలేసి వెళ్ళిపోయారు. పెంచిన తల్లిదండ్రులను నేను వదిలి వెళ్ళిపోయాను. వాళ్ళు ఎంత ప్రేమగా నన్ను చూసుకున్నారు, కానీ నేను వాళ్ళ ప్రేమకు ఏ విలువ లేకుండా చేశాను. భార్య మాటలు విని డబ్బు మాయలో పడి నా తల్లిని చూసుకోలేకపోయాను, ఆ దేవుడు నన్ను ఎందుకు పుట్టించాడు' అని ఏడ్చాడు. తన తప్పుకు శిక్షగా వాళ్ళ అమ్మనాన్న ఉన్న ఇంట్లోనే తన జీవితం మొత్తం బ్రతికాడు. ప్రతిరోజు వృద్ధాశ్రమానికి వెళ్ళి అక్కడున్న వృద్ధులలో తన తల్లిదండ్రులను చూసుకునేవాడు. వాళ్ళకి సేవచేయడానికి తన జీవితాన్ని కేటాయించాడు.




37

## తుది శ్వాస

ఆర్మూర్ గ్రామంలో నారాయణ రెడ్డి అనే వడ్డి వ్యాపారి ఉండేవాడు. నారాయణ రెడ్డి భార్య పేరు లత. వీరికి ఒక కొడుకు, కూతురు ఉండేవారు. నారాయణ రెడ్డికి పెద్ద ఇల్లు, పంటపొలాలు, డబ్బు, బంగారం చాలా ఆస్తులు ఉన్నాయి. అదే గ్రామంలో రంగయ్య అనే వ్యక్తి చెప్పులు కుట్టుకునేవాడు. ఉండడానికి సొంత ఇల్లు కూడా లేదు. చెప్పుల కొట్టు పక్కన తాటి ఆకులతో చిన్న గుడిసె వేసుకొని అందులో ఉండేవారు. రంగయ్యకి ఇద్దరు కూతుళ్ళు. రంగయ్య భార్య పొలం పనులకు వెళ్ళేది. రంగయ్య ఇద్దరి కూతుళ్ళు, నారాయణ రెడ్డి ఇంట్లో పనిచేసేవారు. నారాయణ రెడ్డి కొడుకు, కూతురు చదువుకున్న పుస్తకాలని రంగయ్య కూతుళ్ళకి ఇచ్చి చదువుకొమ్మని చెప్పేవారు. నారాయణ రెడ్డి డబ్బు ఉందనే అహంకారంతో పేదవారిని చూస్తే అసహ్యించుకునేవాడు. ప్రపంచంలో దేన్ని అయినా డబ్బుతో కొనచ్చు అనుకునేవాడు. నారాయణ రెడ్డి పేదవారికి ఎక్కువగా అప్పు ఇచ్చేవాడు. వడ్డి రూపంలో వాళ్ళ ఆస్తి మొత్తం తీసుకునేవాడు. నారాయణ రెడ్డి దగ్గర అంతులేని డబ్బు ఉంది కానీ, ఏ దేవుడి మీద భక్తి లేదు. ఎవరి మీద ప్రేమాభిమానాలు లేవు. డబ్బు ఉంటే చాలు అదే అన్నింటిని ఇస్తుంది అనుకునేవాడు. తన కొడుకు, కూతురిని పెద్ద కార్పొరేట్ స్కూల్‌లో చదివిస్తున్నాడు. రంగయ్యకు మాత్రం చెప్పులు కుట్టిన డబ్బులతో తన భార్య పొలం పనులకు వెళ్ళిన డబ్బులతోనే ఇల్లు గడిచేది. రంగయ్య దగ్గర డబ్బు లేకున్నా ఎప్పుడు బాధపడలేదు. ఉన్న దాంట్లోనే సంతోషంగా కుటుంబం అంతా జీవించేవారు. రంగయ్య ఇంట్లో ఉన్న చిన్న దీపం వెలుగు కూడా పౌర్ణమిరోజు వెన్నెలలా ప్రకాశించేది. కానీ నారాయణ రెడ్డి ఇల్లు మొత్తానికి రంగురంగుల లైట్లు ఉంటాయి కానీ అమావాస్యరోజు చీకటితో అల్లుకున్నట్టు ఉంటుంది. రంగయ్య అందరిని గౌరవించి మర్యాదతో మాట్లాడేవాడు. ఎవ్వరిని బాధపెట్టేవాడు కాదు.

తన దగ్గర ఉన్న దాంట్లో కొంత దానం కూడా చేసేవాడు. ఎలాంటి అనారోగ్య సమస్యలు లేకుండా కంటినిండ నిద్ర, కడుపునిండ తిండితో హాయిగా జీవించేవాడు. భార్యా పిల్లలతో నవ్వుతూ ప్రేమగా సంతోషంగా మాట్లాడుకునేవారు. నారాయణ మాత్రం డబ్బు ఉందనే అహంకారంతో విర్రవీగేవాడు. పదిపైసలు కూడా భిక్షం వేయని పిసినారి. ఎప్పుడు అందరిమీద కోపంతో అరుస్తూ ఉండేవాడు. భార్యా పిల్లలతో సంతోషంగా గడిపిన ఒక్కరోజు కూడా లేదు. అంతేకాక ఏరోజు కూడా కంటినిండ నిద్రపోలేదు. కడుపునిండ తిండి తినలేకపోయేవాడు. ఒకరోజు నారాయణ రెడ్డి తన పిల్లలని చదివిస్తున్న స్కూల్‌కి పనిమీద వెళ్ళాడు. అప్పుడు అక్కడే ఉన్న ఉపాధ్యాయుడు నారాయణ రెడ్డిని చూసి నమస్కరించారు. పనిపూర్తిచేసుకొని వెళ్తున్న నారాయణని ఆపి ఆ ఉపాధ్యాయుడు నారాయణ పిల్లల చదువు గురించి ఇలా చెప్పాడు. నారాయణ రెడ్డి గారు మీరు ఇంత డబ్బు ఖర్చుచేసి మీ పిల్లలని చదివించడానికి ఈ స్కూల్‌లో చేర్పించారు.




40

కానీ మీ పిల్లలు సరిగ్గా బడికి రావడం లేదు. వాళ్ళు బడిలో చదువుకోవడం లేదు. టీచర్లు చెప్పిన మాట అస్సలు వినరు. ప్రతి పరీక్షలో అందరికంటే తక్కువ మార్కులు మీ పిల్లలకే వచ్చాయి అని చెప్తాడు. ఆ మాట విని అక్కడి నుండి వెళ్ళిపోతున్న నారాయణ రెడ్డికి ప్రక్కన ఉన్న ప్రభుత్వ పాఠశాలలో ఏదో కార్యక్రమం జరుగుతుందని గమనించి అక్కడికి వెళ్ళి చూడగా రంగయ్య పిల్లలు పదవ తరగతిలో మొదటి ర్యాంక్ సాధించారు అని వారిద్దరికి సన్మానం చేస్తున్నారు. అక్కడి నుండి నారాయణ రెడ్డి వెళ్ళిపోయాడు. తరువాత కొన్ని రోజులకు నారాయణ రెడ్డి ఆరోగ్యం పూర్తిగా చెడిపోయింది. పట్టణంలో హాస్పిటల్‌కి వెళ్ళి చూయించారు. అక్కడి డాక్టర్లు అన్ని టెస్టులు చేసి నారాయణ రెడ్డికి క్యాన్సర్ వచ్చింది అని, నారాయణ బ్రతకడం చాలా కష్టం అని, బ్రతికి ఉన్న రోజులు తనని బాగా చూసుకోమని చెప్పారు. మరుసటి రోజు వారు ఇంటికి వచ్చేశారు. నారాయణకి తన చావు కంటి ముందు కనిపిస్తుంది. అసలు ఏమి తినడం లేదు, తాగడం లేదు. పూర్తిగా బక్కచిక్కి పోయాడు. తన ప్రాణం తనను విడిచి వెళ్తున్న రోజుల్లో నారాయణ బతికిన జీవితమంతా గుర్తు చేసుకున్నాడు. వెనక్కి తిరిగి తన జీవితాన్ని చూసుకుంటే సంతోషించడానికి గొప్పగా చెప్పుకోవడానికి ఏదీ కనిపించలేదు. మంచంలో పడుకున్న నారాయణ తన మనసులో ఇలా అనుకున్నాడు. నా జీవితం అంతా డబ్బు సంపాదించాలనే ఆశతోనే ముగిసిపోతుంది.

ఎందరో పేదవారిని మోసంచేసి వారి ఆస్తులు దోచుకున్నాను. వాళ్ళ కన్నీరే ఈ రోజు నా జీవితాన్ని ఆవిరి చేస్తుంది. డబ్బు ఉందన్న అహంకారంతో అందరిని అవమానించాను. కానీ ఆ డబ్బుతో ఆకలిని, కంటినిండా నిద్రని, మనసు నిండా ఆనందాన్ని కొనలేము అని గుర్తించలేకపోయాను. నా పిల్లలను పెద్ద కార్పొరేట్ స్కూల్‌లో చేర్పించాను.


కానీ వాళ్ళకి చదువుకోవాలి అనే కోరికను, జ్ఞానాన్ని ఇవ్వలేకపోయాను. డబ్బు ప్రపంచం అనుకున్నా, కానీ నా భార్యా, పిల్లలు మాత్రం నన్నే ప్రపంచంగా అనుకున్నారు అని తెలుసుకోలేకపోయాను. ఎంత సంపాదించినా మనం చనిపోయేటప్పుడు మనతో ఏది రాదు, ఎవరు రారు. అందుకే జీవించినంత కాలం నవ్వుతూ, నవ్విస్తూ, అందరికోసం బ్రతకాలి అంటూ తన కళ్ళలో కన్నీరు కారుస్తూ తుదిశ్వాస విడిచాడు.



## అనాథగా ఎదిగిన ఐ.ఏ.ఎస్. ఆఫీసర్

రాధా రామ్ దంపతులకు శ్యామ్ అనే ఐదు సంవత్సరాల బాబు ఉండేవాడు. ఒకరోజు శ్యామ్‌ని స్కూల్‌కి పంపించి వస్తుండగా రామ్, రాధ యాక్సిడెంట్‌లో చనిపోయారు. శ్యామ్ అనాథ అయ్యాడు. వారిద్దరు బ్రతికి ఉన్నప్పుడు అవసరానికి చేయి చూపిన ప్రతి ఒక్కరికి సహాయం చేసేవారు. కానీ వాళ్ళు చనిపోగానే బంధువులందరు మాయం అయిపోయారు. శ్యామ్‌ని చూసుకోవడానికి ఎవ్వరు ముందుకు రాలేదు. శ్యామ్ ఒకరోజంతా ఆకలితోనే అలమటించాడు. అదిచూసిన చుట్టు పక్కన వారు శారద అనాథాశ్రమంలో చేర్పించారు. చిన్నతనంలోనే తల్లిదండ్రులను కోల్పోయిన శ్యామ్‌లాంటి పిల్లలు అక్కడ ఎంతోమంది ఉన్నారు.

ఎవరు ఎంత బాగా చూసుకున్నా తల్లిదండ్రులు లేని లోటు ఎవరు తీర్చలేరు. శ్యామ్ ఎన్నో కష్టాలుపడుతూ ఎదిగాడు. శారద అనాథాశ్రమంలో పదిహేను సంవత్సరాల వరకు ఉంటారు. దాని తరువాత బయటికి వెళ్ళి జీవించాలి. పదిహేను సంవత్సరాల తరువాత శ్యామ్ బయట ప్రపంచంలో అడుగుపెట్టాడు.



ఏ పని చేసుకొని బ్రతకాలో అర్థం కాలేదు. పనివెతుక్కుంటూ ప్రతిచోటుకు వెళ్ళాడు. కొన్నిరోజులు హాస్టల్‌లో సర్వర్‌గా పనిచేశాడు. మరికొన్నిరోజులు బట్టల దుకాణాలలో పనిచేశాడు. కొన్ని డబ్బులు కూడబెట్టుకున్నాడు. బయట ప్రపంచం స్వార్థంతో మూర్ఖత్వంతో నిండిపోయిందని తెలుసుకున్నాడు. బ్రతకడం నేర్చుకున్నాడు. ఎవరితో ఎలా మాట్లాడాలి, ఎలా ఉండాలి అని తెలుసుకున్నాడు. కానీ శ్యామ్‌కి ఒక విషయం బాగా అర్థం అయ్యింది. అది ఏమిటంటే ఎన్ని రోజులు ఇలా ఒకరికింద పనిచేసిన తన జీవితం బానిసలాగా ఉండిపోతుంది, అందుకే తన జీవితంలో మంచిస్థాయిలో ఉండాలి అని కోరుకున్నాడు. శ్యామ్‌కి ఏకాగ్రత తెలివితేటలు ఎక్కువగా ఉండేవి. వాటిని సరైన పద్ధతిలో ఉపయోగించుకున్నాడు. తను ఇంటర్ ప్రభుత్వ కళాశాలలో పూర్తిచేశాడు. చదువుకుంటూ పనిచేసుకునేవాడు. వచ్చిన డబ్బులు తన చదువుకు ఉపయోగించుకునేవాడు. శ్యామ్‌కి ఊహ తెలిసినప్పటి నుండి ఒంటరిగానే పెరిగాడు. ఎలాంటి ప్రేమాభిమానాలు మర్యాదలు తెలియని శ్యామ్ తనకంటూ ఎవరులేరు అని కుంగిపోయేవాడు. కానీ తన పట్టుదలని కోల్పోలేదు. ఒకరోజు శ్యామ్ పనిచేస్తున్న హోటల్ కౌంటర్‌లో నుండి కొన్ని డబ్బులు దొంగిలించారు.



ఆ హోటల్ యజమాని పనివాళ్ళ మీద చాలా కోపడ్డాడు. అందరిని పోలీసు స్టేషన్‌కి పట్టించాడు. పనివారందరిని విచారిస్తున్నారు. కానీ అందరు మేము దొంగిలించలేదు అనే చెప్పారు. ఎవరి మీద అయినా అనుమానం ఉందా అని వాళ్ళని అడిగినప్పుడు అందరు శ్యామ్‌ని చూయించారు. ఎందుకంటే అమ్మా నాన్న లేనివాడు, కావున అతనికి డబ్బు అవసరం ఉంటుంది, డబ్బు సరిపోక దొంగతనం చేసి అక్కడ ఎవరికి అనుమానం రాకుండా పనిమానేసి వేరే చోటుకు వెళ్ళిపోవచ్చు అని అందరు భావించారు. శ్యామ్ తన గురించి తప్పుగా మాట్లాడడం తట్టుకోలేకపోయాడు. పోలీసులు శ్యామ్‌ని కొడుతున్నారు. అంతలో హోటల్ యజమాని వచ్చి శ్యామ్ అమాయకుడు అని చెప్పాడు. తన కొడుకు తనకు చెప్పకుండా కౌంటర్ నుండి డబ్బులు తీశాడని, తనవల్ల తప్పు జరిగింది అని, అందరిని విడిచిపెట్టమని నచ్చజెప్పుకున్నాడు. శ్యామ్ అక్కడ పని మానేశాడు. తనకంటూ ఎవరులేరు అని అందరు శ్యామ్‌ని చులకనగా చూస్తున్నారు. శ్యామ్ తనకి జరిగిన అవమానాన్ని అవకాశంగా తీసుకున్నాడు. తనను గౌరవించే హోదా తనకు ఉండాలి అనుకున్నాడు. కళాశాలలో పరిచయం అయిన తన స్నేహితుడి సహాయంతో పెట్రోల్ బంక్‌లో పనిచేశాడు. అప్పుడే ఉద్యోగ అవకాశాలు వచ్చాయి. శ్యామ్ తనను అందరు గౌరవించే ఉద్యోగం, తనలాంటి వారికి సహాయ పడే ఉద్యోగం చేయాలని ఆశపడ్డాడు. పనిచేసే సమయంలో వీలు దొరికినప్పుడు చదువుకునేవాడు. ఒకపూట తిని ఇంకోపూట ఆకలితోనే ఉండేవాడు. తనకి పడుకోవడానికి చోటుకూడా ఉండేదికాదు. ఎందుకంటే రూమ్ రెంట్‌కి ఇచ్చే డబ్బుతో పరీక్షలకు అవసరమైన పుస్తకాలు కొనుక్కునేవాడు.

కావున పెట్రోల్ బంక్‌లోనే ఎక్కడో ఒక దగ్గర పడుకునేవాడు. ఎన్నో నిద్రలేని రోజులు గడిపాడు. చివరికి పరీక్షల తేదీ వచ్చింది. శ్యామ్ మనస్సులో ఉత్సాహం మొదలైంది. ఇంకా ఎక్కువ చదువుకున్నాడు. పరీక్షలు అయిపోయాయి. శ్యామ్ అన్ని పరీక్షలు బాగా రాశాడు. ఫలితాల కోసం ఎదురుచూస్తున్నాడు. రోజులు గడిచాయి. ఒకరోజు శ్యామ్ ఫోటో, పేరు, టి.వి.లో మారుమ్రోగింది. శ్యామ్ అన్నింటిలో ఉన్నత మార్కులు సాధించి ఐ.ఏ.ఎస్. ఆఫీసర్ అయ్యాడు. శ్యామ్ అనుకున్నది సాధించాడు. ఏ పోలీసులు అయితే శ్యామ్‌ని దొంగ అని కొట్టారో ఆ పోలీసులే స్టేషన్‌లో శ్యామ్‌కి సెల్యూట్ కొట్టి గౌరవ మర్యాదలతో ఆహ్వానించారు. శ్యామ్ కోరుకున్న స్థాయి వచ్చింది. తను ఏది చేయాలి అనుకున్నా ఎవరు అడ్డు చెప్పరు. తనలాంటి వారందరికి శ్యామ్ అండగా నిలిచాడు. ఎందరినో ఉన్నత స్థాయికి తీసుకువచ్చాడు. శ్యామ్‌కి ఎవరు తోడు లేకున్నా తన పట్టుదల, ఏకాగ్రత, తెలివి, చదువుకోవాలి అనే ఇష్టం అందరు శ్యామ్‌ని చులకనగా చూడడం, అవమానించడం కూడా శ్యామ్ గెలుపునకు కారణం. ఎన్నో కష్టాలు, ఇబ్బందులు, బాధలు ఎదుర్కొని ఒక అనాథగా ఎదిగిన ఐ.ఏ.ఎస్. ఆఫీసర్ మన శ్యామ్.



## సైనికుడు

మనకు తోడుగా ఎంతమంది ఉన్నా, ఒక చెల్లికి తన అన్న తోడుగా ఉంటే వచ్చే ధైర్యం వేరు. మనకి ఆపద ఉంది, అని ముందే గ్రహించి, అండగా నిలబడతాడు. అమ్మలో మొదటి అక్షరం, నాన్నలో చివరి అక్షరం కలిపితే అన్న.

నాగాపూర్ అనే గ్రామంలో రమేశ్, రమ్య అనే దంపతులకు రాఘవ, రవళి అనే కొడుకు, కూతురు జన్మించారు. రమ్య, రమేశ్ ఎక్కువగా పనికి వెళ్ళేవారు. రవళిని చూసుకోవలసిన బాధ్యత రాఘవ మీద ఉండేది. రాఘవ, రవళి కలిసి ఇంటిపని చేసుకునేవారు. స్కూల్‌కి వెళ్ళేటప్పుడు రవళి స్కూల్ బ్యాగ్ వేసుకొని చిన్నచిన్న అడుగులు వేసుకుంటూ రాఘవ చేయి పట్టుకొని వెళ్తుంటే అందరు అన్నా చెల్లెని చూసి దిష్టిపెట్టేవారు. రాఘవ ప్రతిక్షణం తన చెల్లిని గమనిస్తూనే ఉండేవాడు. ఒక్కదాన్ని అస్సలు విడిచిపెట్టి వెళ్ళేవాడు కాదు. మధ్యాహ్నం రవళికి తినిపించడానికి వచ్చేవాడు. స్కూల్ అయిపోగానే రాఘవ వచ్చే వరకు అక్కడినుండి కదిలేది కాదు. రవళి, రాఘవ ఎప్పుడు గొడవ పడుతూనే ఉండేవారు. కానీ తొందర్లోనే కలిసిపోయేవారు. రమ్య, రమేశ్‌ని ఇబ్బంది పెట్టేవారు కాదు. ఏ పని ఉన్నా, అన్నా చెల్లెలు ఇద్దరు కలిసి చేసుకునేవారు. రవళిని ఎవరైనా ఏమైనా అంటే రాఘవ వెళ్ళి గొడవపడేవాడు. రవళి కూడా, చూడడానికి చిన్నగా ఉన్నా మంచి మాటకారి. ఏదైనా చెప్తే గుర్తుపెట్టుకునేది. రాఘవ, రవళి ఎదిగిపోయారు, కానీ అల్లరి పనులు మాత్రం మానలేదు. వారి వయస్సుతో పాటు ప్రేమాభిమానాలు, అల్లరి పనులు కూడా పెరుగుతూ వచ్చాయి.

రమ్య, రమేశ్ బయటపనికి వెళ్తే రాఘవ చదువుకుంటూ సమయం దొరికినప్పుడు పనికి వెళ్ళి వచ్చిన డబ్బులతో ఇంటికి సహాయం చేసేవాడు. రవళి మొత్తం ఇంటిపనులు చేసుకునేది. రాఘవ ఉద్యోగం కోసం పట్టణానికి వెళ్ళిపోయాడు. రమ్య, రమేశ్ పనికి వెళ్ళి రాత్రికి వచ్చేవారు. ఇంట్లో రవళి మాత్రమే ఉండేది. ఎప్పుడు తోడుగా ఉండే అన్నయ్య ఇంట్లో కనిపించకపోయేసరికి రవళి మనస్సుకు వెలితిగా అనిపించేది. పండగకి ఇంటికి వచ్చిన రాఘవని చూసి రవళి ముఖంలో ఆనందం వెయ్యి దీపాల్లా వెలిగిపోయింది. రాఘవ వచ్చేటప్పుడు అమ్మ, నాన్న, చెల్లికోసం కొత్త బట్టలు తీసుకువచ్చాడు. రాఘవ ఇంట్లో వారందరిని చూసుకుంటూ ఇంటిని నడుపుతున్న సైనికుడు. దేశం కోసం సైనికుడు ఎంత కష్టపడతాడో ఎదిగిన కొడుకు ఇంటికోసం అంత కష్టపడతాడు. పండగ జరుపుకున్న తరువాత, రాఘవ మళ్ళీ ఉద్యోగానికి వెళ్ళాడు. రాఘవ వెళ్ళేటప్పుడు రవళి కళ్ళలో నీళ్ళు తిరిగాయి. చిన్నప్పటి నుండి అన్ని సంతోషాలు, బాధలు పంచుకున్న అన్న ఇంట్లో ఉండకపోయేసరికి రవళి బాధపడేది, కానీ వాళ్ళ అన్న వల్లే ఇల్లు గడుస్తుంది, కావున రాఘవ ఉద్యోగం చేయడం అవసరం.




53

రాజవరం అనే పల్లెటూరులో సుబ్బయ్య అనే ఊరిపెద్ద ఉండేవాడు. ఆ ఊరిలో పెద్ద కుటుంబం సుబ్బయ్య గారిదే. సుబ్బయ్యకి ముగ్గురు కొడుకులు, ఇద్దరు కూతుళ్ళు. ఐదుగురు పిల్లల్ని బాగా చదివించాడు. కానీ సుబ్బయ్య పిల్లలు ఉద్యోగం కోసం ఉన్న ఊరిని వదిలేయలేదు. చదివిన చదువు ఊరి అభివృద్ధికి సహాయపడాలి అని కోరుకున్నారు. చిన్నప్పటి నుండి సుబ్బయ్యకి ఊరిమీద ఉన్న ప్రేమ, అభిమానమే తన పిల్లలకి కూడా వచ్చింది. సుబ్బయ్య చిన్న కూతురుని, రెండవ కొడుకును డాక్టర్ చేశాడు. ఊరిలో హాస్పిటల్ కట్టించారు. మిగతా పెద్ద కూతురిని, చిన్న కొడుకుని అగ్రికల్చర్ చదివించి వ్యవసాయం అభివృద్ధి చేశారు. కానీ, పెద్ద కొడుకు మాత్రం చదువురాక తండ్రి వెంటనే ఉండిపోయాడు. సుబ్బయ్య అందరికి పెళ్ళిచేశాడు. కూతుర్లకి పెళ్ళి చేసి అల్లుడిని ఇంటికి తీసుకువచ్చాడు. ఇల్లంతా కొడుకులు, కూతుర్లు, అల్లుళ్ళతో, మనవడు, మనవరాళ్ళతో సందడిగా మారింది. ఊరందరు ఆ కుటుంబాన్ని చూసి ఆనందపడేవారు. రోజు అందరు ఒకే దగ్గర కూర్చొని విందు చేసేవారు. రాత్రి కాగానే ఆరుబయట కూర్చోని వదిన, మరదళ్ళు ముచ్చట్లు పెట్టుకునేవారు. పిల్లలందరు కలిసి బయట ఆడుకునేవారు. ప్రతిరోజు పండుగలా ఉండేది. వారు వారంలో ఒకరోజు అందరు పొలాలకి వెళ్ళి అక్కడే వంట చేసుకొని తిని కాసేపు చల్లటి గాలిలో ఉండి వచ్చేవారు. ఇలా సంతోషంగా గడుస్తున్న సమయంలో సుబ్బయ్య చనిపోయాడు. సుబ్బయ్య మరణించిన కొన్నిరోజులకి అతని భార్య గంగమ్మ కూడా మరణించింది. ఇల్లంతా విషాదంలోకి నెట్టివేయబడింది. ఇంటికి పెద్దదిక్కుగా ఉన్నవారు చనిపోయేసరికి ఇల్లంతా చీకటిగా మారింది. చంద్ర ఇంటికి పెద్దకొడుకు.

కానీ తన తల్లిదండ్రి చనిపోయారు అనే విషయం తట్టుకోలేకపోతున్నాడు. అలాంటిది తన చెల్లెలు, తమ్ముడు, వారి పిల్లలు ఆ బాధని ఎలా తట్టుకుంటారు? ఇంతలో అందరి బాధ, ప్రేమ చెల్లాచెదురు అయిపోయే ప్రమాదం వచ్చింది. ఆ ప్రమాదంపేరు 'ఆస్తిపంపకం'.

సుబ్బయ్య ఊరిపెద్ద కావడంతో పెద్ద ఇల్లు, చాలా భూములు, పంటపొలాలు ఉండేవి. కానీ ఆస్తి పంపకంలో వారు ఉంటున్న ఇల్లు, చెరువు గట్టుపక్కన ఉన్న పొలం మాత్రమే సుబ్బయ్య తన పిల్లలకి ఇస్తున్నట్టు వీలునామాలో రాశాడు. మిగిలిన ఆస్తి గురించి ఎవరికి ఏ వివరాలు తెలియవు.



ఈ విషయం విన్న సుబ్బయ్య రెండవ కొడుకు రవి, చిన్న కూతురు లత గొడవ మొదలుపెట్టారు. నాన్న ఆస్తిమొత్తం ఏం చేశాడు? ఎవరికి రాసి ఇచ్చాడు? అని పెద్ద కూతురు సుభద్ర, చిన్న కొడుకు శేఖర్ తిట్టుకున్నారు. కానీ చంద్ర అందరికి నచ్చజెప్పుతూ వచ్చాడు. ఎవరు చంద్ర మాటలు వినలేదు. ఆస్తి ఇవ్వలేదు అనే కోపంతో అందరు తలోదిక్కు వెళ్ళిపోయారు. ఎప్పుడూ సందడిగా ఉండే ఇల్లు మూగబోయింది. సుబ్బయ్య మనుమడు, మనవరాళ్ళు అందరిమీద బెంగపెట్టుకున్నారు. ఇలా ఎవరికి వారు జీవిస్తున్నా కొన్నిరోజుల తరువాత సుబ్బయ్య సంవత్సరీకం వచ్చింది. చంద్ర తన నాన్నకు ఇష్టమైన ఇంట్లో అందరు కలిసి సుబ్బయ్య సంవత్సరీకం జరపాలి అనుకున్నాడు. అందరికి ఫోన్ చేసి విషయం చెప్పాడు. ఎవరు చంద్రని పట్టించుకోలేదు. ఈ విషయం రవి పిల్లలకి తెలిసింది. వారందరు ఒక నిర్ణయానికి వచ్చారు. ఇంట్లో వాళ్ళ అమ్మనాన్నని ఎలాగైనా ఒప్పించి వాళ్ళ తాతయ్య సంవత్సరీకం చంద్ర పెద్దనాన్న అనుకుంటున్నట్టు రాజవరంలో వాళ్ళు ఉన్న ఇంట్లో జరపాలి అనుకున్నారు. ఆ పిల్లలందరు అనుకున్నట్టే సుబ్బయ్య కొడుకు, కూతుళ్ళని ఇంట్లో కలిసేలా చేశారు. కానీ ఒకరినొకరు మాట్లాడుకోలేదు. ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ఇల్లంతా బూజుపట్టింది. సంవత్సరీకం కావున ఇల్లంతా కడిగి అలంకరించాలి అని అందరు ఇల్లు సర్దుతున్నారు. చంద్ర, రవి, శేఖర్, లత, సుభద్ర ఇల్లు కడుగుతుంటే వాళ్ళ పిల్లలందరు సుబ్బయ్య గదిని చక్కబెట్టడానికి వెళ్ళారు. అప్పుడే వాళ్ళకి బీరువాలోపల ఒక ఆల్బమ్ కనిపించింది. అందులో సుబ్బయ్య, అతని కొడుకు, కూతురు చిన్ననాటి ఫోటోలు ఉన్నాయి. ఆ ఆల్బమ్ కిందనే ఒక లేఖ కనిపించింది.

ఆ లేఖను చూసి పిల్లలందరు ఆశ్చర్యపోయారు. వెంటనే అందరిని పిలిచి ఆ లేఖను చదివి వినిపించారు. ఆ లేఖలో ఏం ఉంది అంటే సుబ్బయ్య ఒక అనాథ, తనని నర్సయ్య అనే పెద్ద పెంచుకున్నాడు. ఈ విషయం

ఎక్కువగా ఎవ్వరికి తెలియదు. నర్సయ్య, సుబ్బయ్యని సొంత కొడుకులాగా పెంచుకున్నాడు. నర్సయ్య చివరిక్షణం వరకు ఊరికి మంచిచేస్తూ వారు బాగుండాలి అని కోరుకునేవాడు. అందుకే సుబ్బయ్య కూడా నర్సయ్య కోరిక నెరవేర్చడానికి ప్రయత్నించేవాడు. సుబ్బయ్యకి ఉన్న ఆస్తి నర్సయ్య ద్వారా వచ్చింది.

కావున సుబ్బయ్య ఆ ఆస్తి ఊరి మంచికోసం ఉపయోగించాలి అనుకున్నాడు. సుబ్బయ్య తన పిల్లలు కూడా తన ఊరికి సహాయపడాలి అనుకున్నాడు. పిల్లలను చదివించి వారి కాళ్ళమీద నిలబడేలాగా చేశాడు. ఎప్పటికి తన కొడుకు, కూతుళ్ళు అందరు కలిసి సంతోషంగా ఆ ఇంట్లోనే ఉండాలి అని కోరుకున్నాడు. ఏ కష్టం వచ్చినా అందరు తోడుగా ఉండాలి అని ఆ లేఖలో రాశాడు. ఆ లేఖని చూసి అందరు ఆలోచనలో పడ్డారు. ఇంక వారి చిన్ననాటి ఆల్బమ్ చూడగానే అందరు వారి తప్పుని తెలుసుకున్నారు. ప్రేమ, అభిమానాలు మర్చిపోయి ఆస్తికోసం కొట్టుకున్నాం, అని పశ్చాత్తాప పడ్డారు. అందరు కలిసి సుబ్బయ్య కోరుకున్నట్టు సంవత్సరీకం జరుపుకొని అదే ఇంట్లో ఆనందంగా జీవించారు. సుబ్బయ్య కోరుకున్నట్టు ఊరికి సేవచేస్తూ ఒకరికొకరు కష్ట సుఖాలలో తోడుగా ఉంటూ ఉమ్మడి కుటుంబంగా జీవించారు.



## వెలుగుగా వెలసిన విగ్రహం

దసరా సెలవులకు సంధ్య వాళ్ళ అమ్మమ్మ వాళ్ళ ఇంటికి వెళ్ళింది. వాళ్ళ అమ్మమ్మది ఒక పల్లెటూరు. పచ్చని పైరుతో, పంటపొలాలతో ఎంతో అందంగా ఉంటుంది. అందుకే సంధ్యకి వాళ్ళ అమ్మమ్మ ఊరు అంటే చాలా ఇష్టం. ప్రతి సెలవులకు అక్కడికి వెళ్తుంది. సంధ్య వాళ్ల అమ్మమ్మకి తోడుగా ఉండి అన్ని పనులు చేసేది. ఒకరోజు సంధ్యకి రాత్రి నిద్ర రానందువల్ల ఫోన్ చేతిలోకి తీసుకుంది. అప్పుడే వాళ్ళ అమ్మమ్మ వచ్చి ఫోన్ తీసుకొని సంధ్యని పడుకోమని చెప్పింది. నిద్ర రావడం లేదు అమ్మమ్మ, అని మెల్లిగా చెప్పింది అప్పుడు వాళ్ళ అమ్మమ్మ 'నేను నీకు కథ చెప్తాను' అది వింటూ పడుకోమన్నది. సరే అని సంధ్య వాళ్ళ అమ్మమ్మ దగ్గరగా పడుకుంది. వాళ్ళ అమ్మమ్మ కథ చెప్పడం మొదలుపెట్టింది. ఇది కల్పిత కథ కాదు. వాస్తవంగా మన ఊరిలో జరిగిన నిజమైన కథ. నేను చిన్నతనంలో ఉన్నప్పుడు మనకి ఇలాంటి ఇల్లులేదు, గుట్టల మీద అందరి ఇండ్లు ఉండేవి. దానివల్ల వృద్ధులకు ఎక్కడానికి, తిరగడానికి కష్టమయ్యేది. అమ్మలతో పాటు పిల్లలు కూడా బట్టలు ఉతకడానికి చెరువు గట్టుకు వెళ్ళేవారు. ఆ రోజుల్లో ప్రేమలు, ఆప్యాయతలు అందనంత ఎత్తులో ఉండేవి. మాకు దగ్గర్లో పండ్లచెట్లు విరివిగా ఉండేవి. అమ్మాయిలు, అబ్బాయిలు అందరు కలిసి ఆడుకునే వారు. అప్పట్లో ఈ ఫోన్‌లు ఎక్కడివి? నిరంతరం పిల్లలు ఆడుకునేవారు. ఎంత చీకటిపడినా ఇంటికి వచ్చేవారు కాదు. ఆ గుట్టలకు కొంచెం దూరంలో పంట పొలాలు ఉండేవి.



61

అక్కడ ఓ ముసలావిడ గుడిసెలో ఉండేది. పంట పొలం పక్కన గుట్టలు ఉండేవి. ఆ ముసలావిడ రోజు గుట్టలవైపు వెళ్ళేది. పొలాలకు పనికి వచ్చేవారు. ఆ ముసలావిడను గమనించేవారు. ఆవిడ ఎందుకు గుట్టలవైపు వెళ్తుంది? అని సందేహించేవారు. ఇది ఇలా కొనసాగుతూ ఉంది. కొన్నిరోజుల తరువాత ఈ విషయాన్ని చూసిన వారందరు కలిసి ఊరి పెద్ద మనుషులకు చెప్పారు.

ఊరి పెద్దమనుషులు ఆ ముసలావిడ ఏంచేస్తుందో తెలుసుకోవాలనుకున్నారు. ఆ ముసలావిడని కనిపెడుతూ ఉండమని కొంతమంది మనుషులను పురమాయించారు. పురమాయించిన మనుషులు రాత్రిపూట ఆ ముసలావిడ గుట్టలవైపు వెళ్తుండడం గమనించి ఆమెకి తెలియకుండా ఆమెను వెంబడిస్తూ వెళ్ళారు. గుట్టలోపలికి వెళ్ళడానికి చిన్న అడవిని దాటాలి. అడవిలోకి ప్రవేశించిన కొంత దూరానికి వెళ్ళిన తరువాత వెంబడిస్తున్న వారికి వింత శబ్దాలు వినిపించాయి. వారికి గుండెలో దడపుట్టింది. దాంతో తిరిగి వచ్చేశారు. ఈ విషయం పెద్దమనుషులకి తెలియజేశారు. అయితే వారు వెలుగు ఉన్నప్పుడు వెళ్ళి ఏం జరుగుతుందో తెలుసుకుందాం అని నిశ్చయించుకున్నారు. మరునాడు ఉదయం పెద్ద మనుషులు, ఊరిలోవారు ముసలావిడ అడుగు జాడలను గమనిస్తూ గుట్టలోపలికి వెళ్ళారు. కొంచెం దూరం వెళ్ళిన తరువాత వాళ్ళకి ఒక చిన్న వెలుగు కనిపించింది. అందరి మనసులలో భయం మొదలయింది. కానీ ధైర్యం తెచ్చుకొని వెళ్ళి చూశారు. అక్కడికి వెళ్ళి చూడగానే అందరు ఆశ్చర్యపోయారు. గొంతునుండి మాట రావడం లేదు. అక్కడ సత్యనారాయణ స్వామి విగ్రహం వెలసి ఉంది. ఆ విగ్రహాన్ని చూడగానే వారికి తెలియకుండానే వాళ్ళు చేతులు జోడించి నమస్కరించారు. ఇంతలో ఆ ముసలావిడ చేతితో ఒక పాల గిన్నె పట్టుకొని వచ్చింది. వారందరిని చూసి ఆశ్చర్యపోయింది. ఆ రోజు ఊరందరికి ఆ ముసలావిడ ఎందుకు గుట్టవైపు వస్తుందో అర్థం అయింది.



63

తనని తప్పుగా అర్థం చేసకున్నందుకు క్షమాపణ కోరుకున్నారు. ముసలావిడ పాలగిన్నె కింద పెట్టి నాగేంద్ర. నాగేంద్ర అని పిలువగానే అక్కడికి ఒక పెద్ద నాగుపాము వచ్చి తనముందు నిలబడింది. అందరు భయంతో వణికిపోయారు. కానీ ఆ నాగుపాము ఎవరికి ఏమి చేయలేదు. ముసలావిడ గిన్నెలో పెట్టిన పాలని తాగి విగ్రహానికి వెళ్ళి చుట్టుకుంది. ప్రతిసారి ఆ నాగుపాము ముసలావిడ పిలువగానే ఎక్కడ ఉన్నా వచ్చి పాలు తాగి వెళ్ళేది. ఆ రోజునుండి ఊరందరు కలిసి ఆ గుట్ట దగ్గర శుభ్రం చేసి గుట్టకి వెళ్ళడానికి దారిని ఏర్పాటు చేసి రోజు సత్యనారాయణ స్వామికి పూజలు చేశారు.

కొన్నిరోజులకి ఆ ముసలావిడ చనిపోయింది. నాగేంద్రుడు ఆ ముసలావిడ పిలుపు కోసం ఎదురు చూస్తుండేవాడు. ఎవరు పాలు పెట్టినా తాగేవాడు కాదు. ఇప్పటికి ఆ సత్యనారాయణ స్వామిని చూడడానికి ఎందరో వస్తుంటారు. ఆ నాగేంద్రుడు ఎవరు లేని సమయంలో వచ్చి అక్కడ పెట్టిన పాలు తాగి వెళ్తుంటాడు, అని సంధ్య వాళ్ళ అమ్మమ్మ కథ ముగించింది. సంధ్య ఈ కథ మొత్తం విని తన అమ్మమ్మ వాళ్ళ ఊరిలో ఉన్న సత్యనారాయణ స్వామి గుడికి ఇంత విశిష్టమైన కథ ఉందని తెలుసుకొని ఆశ్చర్యపోయింది.

సత్యనారాయణ స్వామి గుడికి వెళ్ళాలి అని ఉత్సాహపడింది. వాళ్ళ అమ్మమ్మ చెప్పిన కథని తన మనసులో ఆలోచిస్తునే నిద్రలోకి జారుకుంది.

మరునాడు పొద్దున లేచి తలస్నానం చేసి గుడికి వెళ్ళడానికి తయారై కూర్చుంది. ఇంటి పనులు పూర్తిచేసుకొని సంధ్య మరియు వాళ్ళ అమ్మమ్మ గుడికి వెళ్ళారు. సత్యనారాయణ స్వామికి పూజ చేసుకొని బయట కూర్చున్నారు. సంధ్య మళ్ళీ తిరిగి ఒకసారి స్వామిని చూడడానికి వెళ్ళింది. అక్కడ సంధ్యకి పెద్ద నాగుపాము కనిపించింది. ఆ నాగేంద్రుడిని చూసి భయపడింది. కానీ తరువాత తమాయించుకొని అలానేచూస్తూ ఉండిపోయింది. నాగేంద్రుడు సంధ్య పెట్టిన పాలని తాగి యధావిధిగా, ఆ విగ్రహానికి చుట్టుకున్నాడు. అమ్మమ్మ, సంధ్య అని పిలువగానే వెంటనే

బయటికి వచ్చేసింది. ఇద్దరు కలిసి ఇంటికి వెళ్ళిపోయారు. సంధ్య సెలవుల తరువాత వాళ్ళ ఇంటికి వెళ్ళింది. స్కూల్‌కి వెళ్ళిన తరువాత తాను తెలుసుకున్న విషయం స్నేహితులతో చెప్పుకుంది. మళ్ళీ సెలవులకి వాళ్ళ అమ్మమ్మ ఇంటికి వెళ్ళడానికి ఎదురుచూసింది. సంధ్య మనస్సులో చిన్నప్పటినుండి దైవభక్తి పెరిగింది. నిత్యం దైవస్మరణలోనే ఉండేది.



## అత్యాచారం

నేటి సమాజంలో ఎక్కువగా జరుగుతున్న సంఘటనలు చిన్నపిల్లల మీద అత్యాచారం. రానున్న తరాలకు ఎంతో విజ్ఞానాన్ని అందించే బాలికల మానసిక పరిస్థితిని, వారి బంగారు భవిష్యత్తును పాడుచేస్తున్న కొందరు మానవ మృగాలకు ఎలాంటి శిక్ష వేసిన తక్కువే. ఇలాంటి ఒక సంఘటన వల్ల మతిస్థితి తప్పిన ఒక చిన్నారి కథ ఇది.

ప్రపంచం అంత కల్మషంతో నిండి ఉన్నా పసిపిల్లల నవ్వులో మాత్రం ఎలాంటి కల్మషం ఉండదు. అలాంటి కల్మషంలేని నవ్వులలో ఒక నవ్వుపేరు సాధ్య. నీలివరం గ్రామంలోని అందమైన ప్రకృత సౌందర్యాల మధ్య పుట్టి పెరిగింది. ఆ చిన్నారి సాధ్య ఎప్పుడు వికసించిన పువ్వుల నవ్వుతూ ఉండేది. తనని చూస్తే ఎంత కోపంలో ఉన్నవారైనా శాంతమూర్తులు గా కావాల్సిందే. సాధ్య అమ్మనాన్న పేరు సాహితీ, ఆర్య. సాధ్య వాళ్ళకి ఒక్కగానొక్క కూతురు. ఎంతో గారాబంగా పెంచారు. సాధ్యకి వాళ్ళ నాన్న అంటే అంతులేనంత ఇష్టం. క్షణం కూడా వాళ్ళ నాన్నని విడిచి ఉండలేకపోయేది. ఎప్పుడు జింకపిల్లలా ఆడుతూ పాడుతూ సంతోషంగా ఉండేది. సాహితీ సాధ్యని స్కూల్‌కి పంపించి ఇంటి పనిచేసుకొని సాయంత్రం కాగానే సాధ్య కోసం ఎదురుచూసేది. సాధ్య చేసే అల్లరి పనులకు సాహితీ , ఆర్య కూడా చిన్న పిల్లలుగా మారిపోయేవారు. సాహితీ, ఆర్యకి, సాధ్యనే ప్రపంచం. తనకోసం ఏదైనా చేసేవారు. ఒకరోజు సాధ్య తన స్నేహితులతో కలిసి దాగుడుమూతల ఆట ఆడుకుంటూ ఉంది. సాధ్య వాళ్ళ ఇంటిముందు ఇంద్రభవనంలాంటి పెద్ద ఇల్లు కడుతున్నారు. సాధ్య కొత్తగా కడుతున్న ఆ ఇంట్లోకి వెళ్ళి దాక్కుంది. అది గమనించి అక్కడ పనిచేస్తున్న మేస్త్రీ సాధ్యని అలానే చూస్తూ ఉన్నాడు. సాధ్య చీకటితో నిండి ఉన్న గదిలోకి వెళ్ళింది. బయట పిల్లలందరు ఆడుకుంటున్నారు. సాధ్యకి బయట జరుగుతున్న ఏ విషయాలు కనిపించడం లేదు. వినిపించడం లేదు. ఆ మేస్త్రీ మద్యం మత్తులో ఉన్నాడు. అక్కడ పనిచేస్తున్న మిగతా మేస్త్రీలందరు తినడానికి బయటకు వెళ్ళారు. కానీ, వీరయ్య మేస్త్రీ మాత్రం అక్కడే ఉన్నాడు. అందరు బయటికి వెళ్ళగానే సరైన సమయం చూసుకొని సాధ్య దాక్కున్న గదిలోకి వెళ్ళాడు.



68

సాధ్య దగ్గరికి వెళ్ళి కూర్చున్నాడు. వీరయ్య సాధ్యతో ప్రేమగా మాట్లాడుతున్నాడు. ఏది అర్థం కాని వయస్సు సాధ్యది. చనువుగా చేసుకొని మెల్లగా సాధ్య ఒంటిపై చేయి వేయడం మొదలుపెట్టాడు. సాధ్య భయపడినప్పుడు సాధ్య వాళ్ళ నాన్న ఆర్య తన చేయి పట్టుకొని ధైర్యాన్ని ఇచ్చేవాడు. వీరయ్య చేతులు పట్టుకోగానే సాధ్యకి వాళ్ళ నాన్నల అనిపించింది. కానీ వీరయ్య సాధ్య చేతులు, కాళ్ళు గట్టిగా పట్టుకున్నాడు. సాధ్యకి భయం వేసింది. అమ్మ... నాన్న అంటూ అరిచింది. వెంటనే వీరయ్య సాధ్య నోటిని చేతితో మూసేశాడు. సాధ్య కళ్ళలో నీళ్ళు వచ్చాయి. సాధ్య వీరయ్యని నెట్టివేయడానికి ప్రయత్నించింది. కానీ తన బలం సరిపోలేదు. సాహితీ, ఆర్య సాధ్య తన స్నేహితులతో ఆడుకోవడానికి వెళ్ళింది అనుకున్నారు. కానీ సాధ్య మద్యం మత్తులో ఉన్న ఒక మృగం చేతిలో పడింది అని ఊహించలేకపోయారు. వీరయ్యని వెతుక్కుంటూ శంకర్ అనే మేస్త్రీ వచ్చాడు. ఏ దేవుడు కరుణించాడో తెలియదుగానీ సాధ్యని కాపాడడానికి దేవునిలా వచ్చాడు.



సాధ్య మీద మృగంలా విరుచుకుపడుతున్న వీరయ్యని కోపంతో లాక్కొని బయటకు తీసుకువెళ్ళాడు. సాధ్యని వాళ్ళ ఇంటికి వెళ్ళమని, మళ్ళీ ఎప్పుడు ఇటువైపు రావద్దని చెప్పి పంపించాడు. భయంతో వణుకుతూ వెళ్ళిన సాధ్యని చూసి సాహితీ ఏం అయింది? అని అడిగింది. సాధ్య నోరువిప్పలేదు. ఏడుస్తూనే ఉంది. ఆరోజునుండి సాధ్య జీవితం మారిపోయింది. సాధ్యకి ఎలాంటి దారుణం జరగకుండా శంకర్ సరైన సమయానికి వచ్చి కాపాడాడు. కానీ, సాధ్య మానసికంగా కృంగిపోయింది. ఎప్పుడు నవ్వుతూనే ఉండే సాధ్య ఎలాంటి కదలికలేని బండరాయిలా మారిపోయింది. తన జీవితంలో జరిగిన ఆ దారుణమైన సంఘటన తన మనసును భయంతో నింపేసింది. సాధ్యని తన తండ్రి దగ్గరికి తీసుకుంటే భయంతో ఏడ్చేది. ఏ అబ్బాయిని తన దగ్గరికి రానిచ్చేది కాదు. "సంతోషంగా ఎదగాల్సిన బాల్యం క్షణక్షణం భయంతో బ్రతికేలా చేసింది ఈ సమాజం". సాధ్య మానసిక పరిస్థితికి కారణం ఏమిటో తెలియని తన తల్లిదండ్రులు కుంగిపోతున్నారు. ఒక ఆడపిల్ల జీవితాన్ని పాడుచేసిన వీరయ్య అక్కడ పనిమానేసి వాళ్ళ సొంత ఊరికి వెళ్ళిపోయాడు. సాధ్య బయట ప్రపంచానికి భయపడి చీకటి గదికి పరిమితమైంది. సాధ్య మానసిక పరిస్థితి మెరుగుపడడం అసాధ్యం అని డాక్టర్లు చెప్పారు. సాధ్యలాంటి ఎందరో అమ్మాయిలు చీకటి గదిలోనే ఉండిపోతున్నారు.

చిరునవ్వుతో వికసించాల్సిన సాధ్య జీవితం చిత్తు కాగితంలా మిగిలిపోయింది.

## About the Author



Dubbaka Nishitha hails from Vannel-B, Nizamabad district, Telangana. She completed her SSC from ZPHS, Vannel-B and Intermediate from TS.M.S, Balkonda. She is currently pursuing B.Sc. M.P.C. III year from TSWRDC, Nizamabad. Her parents Sharadha and Devidas Dubbaka play a significant role in achieving her daughter's dreams. Their encouragement makes her stand strong in critical situations. Nishitha not only is an author but she is passionate about dancing, acting and social work. An author can represent the condition of nature and inner voice of humans, also express these ideas in their writing in the most sensitised ways. Her work, Gurthimpu is a collection of short stories which represent the idea of human values and situation of present society. The story “Maa Inti Mahaarani” is about achievements of a married woman who is encouraged by her family and 'Jaan Jigiri Dosth' is a story of three friends who adjust to the circumstances individually at the end of the story. They realise their mistakes towards the end and believe in hard-work to succeed in their life. Some of my stories are about treating parents with respect when they grow old. I wrote these short stories based on real life experience.

9 789348 512987

SCHOOL OF
EMERGING WRITERS

Telangana Social Welfare
Residential Educational Institutions Society